జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 27 విశాఖపట్నం సోమవారం 11 అక్టోబరు 2021 8 పేజీలు వెల : 5.00

# నేడు తిరుమలకు జగన్

## శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ



తిరుపతి,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేడు తిరుమలకు వస్తున్నారు. రాత్రికి తిరుమలలోనే బస చేసి ఎల్లుండి మంగళవారం ఉదయం శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. మధ్యాహ్నం 2గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి జగన్ 3 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్ట్ చేరుకుంటారు. అక్కడి నుంచి బర్డ్ హాస్పిటల్ చేరుకుంటారు. అక్కడ చిన్నపిల్లల గుండె జబ్బు చికిత్స ఆసుపత్రిని ప్రారంభిస్తారు. తర్వాత అక్కడి నుంచి అలిపిరికి వచ్చి శ్రీవారి పాదాల వద్ద నుంచి తిరుమలకు నడక దారి, పై కప్పును, గోమందిరాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం తిరుమలలోని బేడి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని స్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం శ్రీవారి ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. స్వామివారి దర్శనం అనంతరం ఇతర కార్యక్రమాలలో పాల్గొంటారు, తర్వాత పద్మావతి అతిథి గృహానికి చేరుకుని రాత్రికి అక్కడ బస చేస్తారు.

12న మంగళవారం షెడ్యూల్

తిరుమలలో పర్యటిస్తున్న సీఎం జగన్ ఎల్లుండి మంగళవారం ఉదయం 5.30 గంటలకు శ్రీవారి దర్శనం చేసుకుని గొల్ల మండపాన్ని సందర్శిస్తారు. అక్కడ శ్రీ వెంకటేశ్వర భక్తి చానల్ కన్నడ, హిందీ చానళ్లను ప్రారంభిస్తారు. అనంతరం కొత్తగా నిర్మించిన బూందీ పోటును ప్రారంభించి అన్నమయ్య భవన్‌కు చేరుకుంటారు. అక్కడ రైతు సాధికార సంస్థ, టీటీడీ మధ్య జరిగే ఒప్పందం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పద్మావతి అతిథి గృహానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు వెళతారు.

# బొగ్గు కొరత లేదు: కేంద్రమంత్రి

## ఆక్సిజన్ కొరత లేదని కూడా ఇలాగే చెప్పారు... ఢిల్లీ మంత్రి ఫైర్



ఢిల్లీ, అక్టోబరు 10, ప్రజాపాలన ప్రతినిధి:కేంద్రం వద్ద మూడు నాలుగు రోజులకు మినహా బొగ్గు నిల్వలు లేవని దీంతో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడబోతుందంటూ పలు రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.. ముఖ్యంగా బొగ్గు కొరతపై ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కేంద్రానికి లేఖ రాశారు. ఢిల్లీలో విద్యుత్ సరఫరా చేసే కేంద్రాలకు బొగ్గు పంపిణీ చేయాలని తన లేఖలో ఆయన కోరారు. అయితే బొగ్గు కొరత పై కేంద్రమంత్రి విద్యుత్ శాఖ మంత్రి ఆకే సింగ్ స్పందించారు. దేశంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత ఏర్పడడంతో విద్యుత్ సంక్షోభంఎదుర్కోబోతున్నట్లు వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. విద్యుత్ సంక్షోభంపై అనవసర భయాందోళనలు సృష్టిస్తున్నారని స్పష్టం చేశారు. కేవలం గెయిల్ , డిస్కం సంస్థల మధ్య సమాచారలోపం వల్లే ఇలాంటివి ఏర్పడినట్లు పేర్కొన్నారు. దేశరాజధాని దిల్లీ, మరికొన్ని రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరాకు ప్రమాదం ఏర్పడనున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతోన్న నేపథ్యంలో కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్‌కే సింగ్ **(మిగతా 2లో..)**

# మంచు విష్ణుకే 'మా' అధ్యక్ష పీఠం



**'మా'లో 'మంచు' కురిసింది**

**విమర్శలు.. ప్రతి విమర్శలు.. ఆరోపణలు... ప్రత్యారోపణలు**

**మాటకు మాటగా కౌంటర్లు... విమర్శల నుంచి వ్యక్తిగత దూషణలు..**

**నువ్వా? నేనా? అన్నట్లు పోటాపోటీ ప్రచారాలు**

**విందు - తదితర పార్టీలు.. చివరి క్షణం వరకూ రకరకాల ట్విస్టులు**

**'మా' అధ్యక్ష పీఠం కోసం మూడు నెలలుగా ఇరు ప్యానళ్ల కసరత్తులు...**

(వివరాలు 2లో..)

## ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ



విజయవాడ,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: ఇంద్రకీలాద్రిపై భక్తులు రద్దీగా ఉంది. దుర్గగుడిపై రాజకీయ నాయకుల బంధువుల సేవలో ఆలయ అధికారులు, పోలీసులు తరిస్తున్నారు. దాంతో సామాన్యులకు అమ్మదర్శనం దక్కడం లేదు. దొంగపాస్‌లతో వీఐపీ దర్శనం సిబ్బంది చెయ్యిస్తున్నట్లు సామాన్యులు ఆరోపిస్తున్నారు. అలాగే ఆలయ పరిసరాల్లో ఆలయ సిబ్బంది కోవిడ్ నింబందనలను తుంగలి తొక్కారు. కరోనా వ్యాప్తికి కారకంగా ఇంద్రకీలాద్రి మారింది. క్యూ లైన్‌లో శానిటైజర్ కూడా చెయ్యడం లేదు. కాగా ఇంద్రకీలాద్రిపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. హోంమంత్రి దుర్గమ్మ దర్శనానికి వస్తున్నారంటూ గంట నుంచి భక్తులకు చుక్కలు చూపించారు. వృద్ధులను కొండపైకి తీసుకువెళ్లే బస్సును కూడా నిలిపివేశారు. ఈ ఉదయం 11:10 గంటలకు హోంమంత్రి గుడికి వస్తారని అధికారులకు సమాచారం రావడంతో రెండు గంటల నుంచి కొండపైకి బస్సులు, వీఐపీ కార్లను కూడా పోలీసులు అనుమతించలేదు.

## మోదీ అంత గొప్ప ప్రజాస్వామ్య నేతను నేను చూడలేదు: అమిత్ షా



న్యూఢిల్లీ,అక్టోబరు 10, ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. ఆయనో నియంత అన్న విమర్శలను ఖండించారు. తనకు తెలిసిన గొప్ప ప్రజాస్వామ్య నేతల్లో మోదీ ఒకరని షా అన్నారు. నేను మోదీతో కలిసి ప్రతిపక్షంలో, అధికారంలో పని చేశాను. ఆయనలాంటి శ్రోతను నేను చూడలేదు. ఏ అంశంపై సమావేశమైనా మోదీ చాలా తక్కువ మాట్లాడతారు. అందరూ మాట్లాడింది చాలా ఓపిగ్గా వింటారు. ఓ వ్యక్తి అభిప్రాయానికి ఉండే విలువను మోదీ పరిగణనలోకి తీసుకుంటారు. అంతే తప్ప ఆ వ్యక్తికి ప్రాముఖ్యత ఇవ్వరు. అందుకే ఆయనో నియంత అన్న విమర్శల్లో ఏమాత్రం నిజం లేదు అని సన్సద్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా అన్నారు.ప్రజా సేవలో మోదీ 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పాలన తీరును షా మెచ్చుకున్నారు. ఆయనపై లేనిపోని ఆరోపణలు చేసి ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్‌ను మోదీ చాలా ప్రజాస్వామ్య పద్ధతిలో నడిపిస్తారు. మోదీయే అన్ని నిర్ణయాలు తీసుకుంటారన్న భావన సరికాదు. ప్రతి అంశాన్ని ఆయన చర్చిస్తారు. అందరు చెప్పింది వింటారు. మంచి చెడులను బేరీజే వేస్తారు. ప్రధానమంత్రి కాబట్టి ఎలాగూ తుది నిర్ణయం మాత్రం ఆయనదే అని అమిత్ షా చెప్పారు.

## మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించాం: హోంమంత్రి సుచరిత



విజయవాడ,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: దసరా వేడుకలలో అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. ఆదివారం ఇంద్రకీలాద్రిపై వెలసిన అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించామన్నారు. కరోనా కారణంగా వేడుకలు జరుపుకోలేకపోయామన్నారు. పారిశుధ్య లోపం, ఇబ్బందులు లేకుండా జరుపుకుంటున్నామని, అమ్మవారి కరుణా కటాక్షాలు అందరికీ కలగాలని కోరుకున్నానని చెప్పారు.

## పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వ ఆస్తులు తాకట్టు: అవంతి




విశాఖ,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో 60 శాతం మంది పేద ప్రజలు వున్నారని, వారికి సంక్షేమ పథకాలను అమలుచేయడం కోసమే ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెడుతున్నామని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరోనా కారణంగా ప్రభుత్వ ఆదాయం బాగా తగ్గిపోయిందని, ఇదే సమయంలో కరోనా బాధితుల కోసం రూ.7 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. సీఎం జగన్మోనరెడ్డి బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పనిచేస్తూ నిజమైన కమ్యూనిస్టు అనిపించుకుంటున్నారని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, రాష్ట్రం దివాలా తీసిందని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని శ్రీనివాస్ ఆరోపించారు.

## ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా అసానుద్దీన్ ప్రమాణ స్వీకారం




అమరావతి,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అసానుద్దీన్ అమానుల్లా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలోని మొదటి కోర్టు హాల్లో పాట్నా హైకోర్టు నుండి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చిన జస్టిస్ అసానుద్దీన్ అమానుల్లాచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ శ్రీరాం, పలువురు రిజిస్ట్రార్‌లు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# ఇరవయ్యేళ్ల పాలనం, కార్పొరేట్-కాషాయ కషాయం

ఇరవయ్యవ వార్షికోత్సవంలో సేవ, సమర్పణ అంటే ఆరెస్సెస్ సేవ, కార్పొరేట్‌కు సమర్పణ మాత్రమే! కరోనా తాకిడితో తల్లడిల్లిపోయిన వేళ కూడా మోడీ సర్కారు కార్మికుల పట్ల ఉపేక్ష, కార్పొరేట్లకు చేయూత, తబ్లిగీ జమాత్ వంటి ప్రచారాలు సాగించిందని మర్చిపోరాదు. ఇదే సమయంలో దేశ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పూర్తిగా ట్రంప్‌కు తాకట్టు పెట్టి అమెరికా కూటమికి తోకగా మార్చారు. దేశంలో రాజకీయ అవసరాలకు గాను కుహనా దేశభక్తిని సరిహద్దులలో కృత్రిమ ప్రజ్వలనలను సాకుగా ముందుకు తెచ్చారు. మరో వంక అన్నీ ఆయన వచ్చాకే జరిగాయనే అతిశయోక్తులు, అసత్య ప్రచారాల కోసం అన్ని సాధనాలనూ వాడుకున్నారు. తన విజయానికి మీడియా సోషల్ మీడియాలే సోపానం చేసుకున్న మోడీ గెలిచిన తర్వాత ఒక్కసారి కూడా పూర్తి స్థాయిలో మీడియాతో మాట్లాడనే లేదు. ఇవన్నీ కపటత్వానికి మచ్చుతునకలు.

మొదట గుజరాత్ ముఖ్యమంత్రిగా మొదలై ప్రధాని పీఠం చేరిన నరేంద్ర మోడీ పాలనాధికారం ఇప్పటికి ఇరవయ్యేళ్లు అయిందని బిజెపి వేడుకలు చేస్తుంటే మీడియా కూడా ముందస్తు కథనాలు ప్రచురిస్తున్నది. మొన్న అక్టోబర్ ఏడు నాటికి 13 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రి గానూ, ఏడేళ్లు ప్రధాని గానూ ఆయన ఈ రెండు పదవుల్లో కలసి ఈ విధంగా ఇంత సుదీర్ఘకాలం మరెవరూ వుండలేదని కూడా కథనాలు వస్తున్నాయి. మోడీ ఏది చేసినా అందులో మిస్టరీ ట్విస్టరీ వుంటుందని అంటుంటారు. ఇందులో కూడా అలాంటి చమత్కారమే వుంది. ముఖ్యమంత్రిగా మాత్రమే చూస్తే జ్యోతిబాసు, నవీన్ పట్నాయక్ వంటివారు ఆయన కంటే చాలా ఎక్కువ కాలం వున్నారు. ప్రధానిగా తీసుకుంటే జవహర్‌లాల్ నెహ్రూ (6175 రోజులు), ఇందిరా గాంధీ (5829 రోజులు), మన్మోహన్ సింగ్ (ఇప్పటికి) పదవీ కాలం ఎక్కువ. అయితే రెంటినీ కలిపితే మాత్రం మోడీనే ఎక్కువ. అందులోనూ ముఖ్యమంత్రులుగా వుండి ప్రధానులైన వారు చాలామంది వున్నారు. నేరుగా అక్కడ రాజీనామా చేసి ఇక్కడకు వచ్చిన వారూ వున్నారు. కాని వారి పదవీ కాలం చాలా తక్కువ. ఒక్క పి.వి నరసింహారావును మినహాయిస్తే వారెవరూ మూడో ఏట ప్రవేశించింది లేదు. మోడీ ముఖ్యమంత్రిగా 12 ఏళ్ల 227 రోజులున్నారు. ప్రధానిగా ఇప్పటికి 2671 రోజులు పూర్తి చేసుకున్నారు. ఆ విధంగా ఇది అరుదైన రికార్డు. ఈ మొత్తం కాలంలో మోడీ పాలనా రికార్డు, రాజకీయ రికార్డు కూడా మరెవరికీ లేనంత ఏకపక్షంగానూ వివాదాస్పదంగానూ వుండటం మరో వాస్తవం. పి.పి (ప్రచారక్ ప్రధాని)గా మొదలైన ఆయన పిపిపి (పరివార్ ప్రైవేటు పార్టనర్‌షిప్) అర్థమే మార్చివేసి దేశానికి కాషాయ కార్పొరేట్ కూటమి పాలన పరాకాష్ట ఎలా వుంటుందో చూపిస్తున్నారు. మోడీని బి.సి నాయకుడిగా చూపడమంటే బిగ్ కార్పొరేట్ అనే అర్థంలో తీసుకోవలసి వుంటుంది. ఇరవయ్యేళ్ల అధికార వేడుక జరిపే వేళ వెనక్కు తిరిగి చూస్తే మరెవరికీ జరగని రీతిలో మోడీనే దేశాధినేత కావడం ఎలా జరిగిందో అర్థమవుతుంది.

గుజరాత్ కథ ఏమిటి ?

గుజరాత్ లోని ఒక ప్రాంతంలో ఆరెస్సెస్ ప్రచారక్‌గా వున్న మోడీ ఎమర్జన్సీ తర్వాత సంఘ్ చరిత్ర, పరిశోధన రచన విభాగంలో ప్రవేశించారు. ఎమర్జన్సీలో తమ పాత్ర రాసే బాధ్యత అప్పగించారు (అందుకే మోడీ పదే పదే ఆ ఘట్టం గురించి చెబుతుంటారు). తర్వాత తనను నెమ్మదిగా బిజెపి రాజకీయ బాధ్యతలు చూసేందుకు పంపించారు. ఆ క్రమంలో మొదట గుజరాత్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పట్టు పెంచుకున్నారు. ఎల్.కె అద్వానీ రథయాత్ర గుజరాత్ లోని సోమనాథ్ నుంచి ప్రారంభమై అయోధ్య చేరేవరకూ బాధ్యతలు చూసింది మోడీనే. తర్వాత అధ్యక్షుడైన మురళీ మనోహర్ జోషి కాశ్మీర్‌కు జరిపిన ఏక్‌తా యాత్ర లోనూ పని చేశారు. అద్వానీ హయాంలోనే జాతీయ కార్యదర్శులలో ఒకరుగా నియమితులైనారు. వాజ్‌పేయి ప్రధానిగా వుండగా ముఖ్యమంత్రి కేశూభాయి పటేల్, ఎం.పి శంకర్ సింగ్ వఘేలా మధ్య వివాదంలో చిక్కిన గుజరాత్‌లో సయోధ్య కోసం మోడీని పంపించారు. వఘేలా కాంగ్రెస్‌లో చేరాక కేశూభాయి అనారోగ్యం, అసమర్థత కారణాలుగా చూపి మోడీకి పగ్గాలు అప్పగించారు. బిజెపి ని వరుసగా ఎన్నుకున్న ఏకైక రాష్ట్రమైన గుజరాత్‌ను నిలబెట్టుకోవాలన్న తాపత్రయం తోనే అధిష్టానం ఆయనను ఎంపిక చేసింది. పాలనా రంగంలో ఏ బాధ్యతలు అనుభవం లేకుండానే మోడీ ఏకాఏకిన ముఖ్యమంత్రి అయ్యారు.

మారణహోమం..మెచ్చిన పరివారం

2001 ఫిబ్రవరి 21న గోద్రాలో రైలు పెట్టె దహనంతో దావానలంలా మతచిచ్చు రగిలింది. తర్వాత కొద్ది రోజులకు జరిగిన మత మారణకాండలో కనీసం రెండు వేల మంది ముస్లిములు ప్రధానంగా ప్రాణాలు కోల్పోయారు. దేశ విభజన, సిక్కులపై ఊచకోత తర్వాత ఎన్నడూ ఎరగని రీతిలో ఈ జాతి హత్యాకాండ జరుగుతుంటే ముఖ్యమంత్రి మోడీ ఉపేక్ష వహించారని, వాస్తవానికి ప్రేరేపించారని కూడా అనేక కథనాలు వచ్చాయి. ప్రపంచ వ్యాపితంగా నిరసన వ్యక్తమైంది. ఈ విమర్శల ధాటికి అప్పటి ప్రధాని వాజ్‌పేయి మోడీని ఆ పదవి నుంచి తప్పించాలని గోవాలో జరిగిన తమ జాతీయ కార్యవర్గంలో ప్రతిపాదించారు. అయితే అప్పటికే సంఘ పరివార్ వ్యవస్థలోనే గాక రాజకీయ ఆర్థిక వర్గాలలో మోడీ ఎంతగా పాతుకుపోయారంటే వాజ్‌పేయి వెనక్కు తగ్గాల్సి వచ్చింది. అద్వానీ శిబిరం పూర్తిగా మోడీని మోసింది (ఆ అద్వానీ పరిస్థితి తర్వాత ఏమైందనేది అందరికీ తెలుసు). ఇరవయ్యేళ్లు పూర్తి చేసుకోవడంలో విస్మరించరాని ఘట్టాలివి. ఆ జాతి హత్యాకాండ సృష్టించిన కల్లోలం మధ్యనే అందరూ వ్యతిరేకిస్తున్నా పెడచెవిని పెట్టి మోడీ ముందస్తుగా 2002లో ఎన్నికలు జరిపి మరోసారి విజయం సాధించారు. ఇదే సంఘ పరివార్ దృష్టిలో మోడీ సమర్థత అయింది. మీడియాలో ప్రశ్నలు ఎదుర్కోలేని మోడీ టీవీ చర్చల నుంచి లేచిపోతుంటే గుజరాత్ ప్రభుత్వం ఆయన విజయాలను టముకు వేస్తూ వచ్చింది. 2004లో దేశం వెలిగిపోతోంది ప్రచారంతో హడావుడి చేసినా వాజ్‌పేయి ప్రభుత్వం ఓడిపోయి యుపిఎ-1 అధికారం చేపట్టింది. ఆ సమయంలో మోడీ వారికి మరింత కీలకంగా మారారు. వారిని మెప్పించే విధంగా మతతత్వ రాజకీయం సాగిస్తూనే మోడీ 2007లో గెలిచిన తర్వాత కార్పొరేట్లను మెప్పించడంపై దృష్టి పెట్టారు. మామూలుగానే భారతదేశంలో పారిశ్రామిక రాజధానులుగా పేరొందిన మహారాష్ట్ర, గుజరాత్ లపై వారికి ప్రత్యేక ఆసక్తి. మోడీ కార్పొరేట్లకు పూర్తిగా తాళాలు అప్పగించడంతో వారూ ఆయనను ఆకాశానికెత్తడం మొదలుపెట్టారు. ఇది చాలక ఎన్ఆర్ఐ సదస్సులతో విదేశీ కంపెనీల ఆశీస్సులూ పొందగలిగారు. వైబ్రంట్ గుజరాత్ సదస్సులు అట్టహాసంగా తయారైనాయి. 2012 ఎన్నికలలో మోడీ అత్తెసరు మెజార్టీతోనే గెలిచినా హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా బిజెపికి జాతీయ ప్రతీక అయ్యారు. ఈ కాలంలో నిజంగా గుజరాత్ మానవాభివృద్ధి సూచికలన్నిటా వెనకబడి వున్నా ఏదో సాధించారనే హడావుడి దాన్ని మరుగుపర్చింది.

జాతీయ యవనిక పైకి అంబానీల ఆశీస్సులతో

2009 లోనూ రెండవసారి ఓడిపోయాక, అద్వానీకి దేశాన్ని ఆకట్టుకునేంత ఆకర్షణ లేదని తేలడంతో మూడుసార్లు ముఖ్యమంత్రి గుజరాత్ వైభవ ప్రదాత మోడీని ప్రధాని అభ్యర్థిగా ముందుకు తెస్తే కార్పొరేట్ మద్దతు వుంటుందని పరివార్ భావించింది. 2013 వైబ్రంట్ గుజరాత్ సదస్సులో అంబానీ సోదరులు అందుకు ఆధ్వర్యం వహించారు. మోడీ దార్శనికతను ముఖేశ్ అంబానీ ప్రస్తుతించారు. ఆయన తమ్ముడు అనిల్ అంబానీ మరో అడుగు ముందుకేసి మోడీని గాంధీతో పోల్చారు. అప్పటికే కామన్వెల్త్, 2జి తదితర కుంభకోణాలతో రోసిపోయిన యుపిఎ కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా ప్రజలను ఆకర్షించేందుకు మోడీని ముందు పెట్టుకోవాలన్న కార్పొరేట్ ఇండియా (ఇండియా ఇంక్ అంటుంటారు) ఉద్దేశానికి వారి మాటలు అద్దం పట్టాయి. ఆరెస్సెస్, బిజెపి లకు కూడా అంతకన్నా కావలసింది లేదు గనక ప్రధానిగా మోడీ ప్రచార ప్రక్రియ మొదలైంది. తన ప్రతి కదలిక, ప్రతి ప్రవచనమూ ప్రచారాస్త్రాలైనాయి. ప్రశాంత్ కిశోర్ మార్కెటింగ్‌లో చారువాలా, సంఘ్‌వాలా, కార్పొరేట్‌వాలా త్రిమూర్తిగా మోడీనే త్రీడీలో కనిపించాడు. మోడీతో పాటే భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఎన్నికల తతంగం భారీ కార్పొరేట్ రంగు పులుముకుంది. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి పదవి వదలిపెట్టి దేశ సారథ్యం చేపట్టారు.

కపట నాటకాలు..కఠోర సత్యాలు

పార్లమెంటు మట్టిని ముద్దాడటంతో మొదలుపెట్టారు. తొలి దశలో స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా వంటి నినాదాలతో జాతిని ఉత్తేజపర్చే నేతగా చూపించబడిన చారువాలా గారువాలా అయ్యారు. స్వచ్ఛ భారత్ కక్ష భారత్‌గా మారింది. అసహన దాడులు నిత్యకృత్యమైనాయి. అధ్యక్ష తరహాను మించేలా ఏకపక్ష పాలనకు పిఎంవో కేంద్రమైంది. న్యాయ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ, శాస్త్ర సాంకేతిక సంస్థలు ఇవేవీ స్వతంత్రత నిలుపుకోలేని దురవస్థ. విశ్వవిద్యాలయాలపై విజ్ఞాన కేంద్రాలపై పత్యక్ష దాడి. ఒకే దేశం ఒకే రేషన్, ఒకే పన్ను, ఒకే ఎన్నిక, ఒకే నాయకుడు ఒకే మతం అన్నట్టు భిన్నత్వంలో ఏకత్వం తలకిందులైంది. ఇదంతా మోడీ వ్యక్తిగత ప్రచారం చాటునే జరిగిందని మర్చిపోకూడదు. ఆరెస్సెస్ చెప్పే హిందూ రాష్ట్ర ఏకీకృత నిరంకుశ స్వభావానికి ఇది అచ్చంగా సరిపోయింది. సమాఖ్య విధానం కాస్త టీం ఇండియా అంటూ మోడీని కెప్టెన్‌ను చేసింది. పేద భారత ప్రతినిధినంటూనే అమెరికా అప్పటి అధ్యక్షుడు ఒబామా కూడా వ్యాఖ్యానించేంత జిలుగు వెలుగు దుస్తులు ధరించి బూట్‌సూట్‌వాలా అనిపించుకున్నారు. మారణహోమాలపై స్పందించలేదు గాని మయూరాలతో గడిపే మహర్షి చిత్రాలు విడుదల చేశారు. కేదారనాథ్ గుహలో తపోభంగిమలో దర్శనమిచ్చారు. మాడిసన్ స్క్వేర్ లోనూ వెలిగిపోయారు. ఇవన్నీ వ్యక్తిగత పోకడలుగానే గాక భిన్న తరగతులను ఆకర్షించే వ్యూహాలుగా చూడవలసి వుంటుంది. ఇన్ని విన్యాసాల మధ్యనా రెండు విషయాలు నిరంతరాయంగా సాగిస్తూ వస్తున్నారు. ఇరవయ్యవ వార్షికోత్సవంలో సేవ, సమర్పణ అంటే ఆరెస్సెస్ సేవ, కార్పొరేట్‌కు సమర్పణ మాత్రమే! కరోనా తాకిడితో తల్లడిల్లిపోయిన వేళ కూడా మోడీ సర్కారు కార్మికుల పట్ల ఉపేక్ష, కార్పొరేట్లకు చేయూత, తబ్లిగీ జమాత్ వంటి ప్రచారాలు సాగించిందని మర్చిపోరాదు. ఇదే సమయంలో దేశ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పూర్తిగా ట్రంప్‌కు తాకట్టు పెట్టి అమెరికా కూటమికి తోకగా మార్చారు. దేశంలో రాజకీయ అవసరాలకు గాను కుహనా దేశభక్తిని సరిహద్దులలో కృత్రిమ ప్రజ్వలనలను సాకుగా ముందుకు తెచ్చారు. మరో వంక అన్నీ ఆయన వచ్చాకే జరిగాయనే అతిశయోక్తులు, అసత్య ప్రచారాల కోసం అన్ని సాధనాలనూ వాడుకున్నారు. తన విజయానికి మీడియా సోషల్ మీడియాలే సోపానం చేసుకున్న మోడీ గెలిచిన తర్వాత ఒక్కసారి కూడా పూర్తి స్థాయిలో మీడియాతో మాట్లాడనే లేదు. ఇవన్నీ కపటత్వానికి మచ్చుతునకలు.

డెమోక్రసీ.. ఎత్నోక్రసీ

స్వాతంత్ర్య అమృతోత్సవ వేళ వాషింగ్టన్ లోని కాటో సంస్థ నివేదిక ప్రకారం ఈ దేశంలో స్వేచ్ఛా సూచిక 2013 కన్నా చాలా దిగజారింది. 2013లో 75వ స్థానంలో వుంటే 2018 నాటికి అది 111కు చేరింది. మానవాభివృద్ధి (యుఎన్‌డిపి) నివేదికలో 129 నుంచి 131కి పడిపోయాము. ఆకలి సూచికలో 94వ స్థానంలో వున్నాము. పత్రికా స్వాతంత్ర్యంలో రెండు స్థానాలు తగ్గి 142గా వున్నాము. కేంద్రమే నిర్వహించిన కుటుంబ ఆరోగ్య సర్వే-1 ప్రకారం భారతీయుల పౌష్టికాహారం ఘోరంగా దిగజారింది. తాజా వెనకబాట్లు, సంక్షోభాలు చెప్పకపోయినా దేశం అప్పు కోటి కోట్ల రూపాయలు దాటింది. ప్రభుత్వ రంగ ఎయిర్ ఇండియా టాటాలకు కట్టబెడితే వారిది వారికే చేరినట్టు చిత్రిస్తున్న ఈ వ్యవస్థకు కావలసింది అదే. దేశంలో ప్రజాస్వామ్యం (డెమోక్రసీ) కాస్త ఎత్నోక్రసీ (జాతి మతస్వామ్యం)గా మారిపోయిందని విమర్శకులు ఆక్షేపిస్తున్న పరిస్థితి. ఇన్ని కఠోర సత్యాల మధ్యనా మోడీని మించిన మొనగాడు లేడని చెప్పడానికి మొన్నటి పుట్టిన రోజు చాలక ఈ ఇరవయ్యేళ్ల సంబరం! బహుపరాక్ భారతీయులారా!!

# మంచు విష్ణుకే 'మా' అధ్యక్ష పీఠం

(మొదటి పేజీ తరువాయి)

హోరాహోరీగా సాగిన 'మా' ఎన్నికల్లో అధ్యక్షుడిగా మంచు విష్ణు గెలుపొందారు. మంచు కుటుంబానికే 'మా' పీఠం దక్కింది. విమర్శలు, వివాదాలు నడుమ సాగిన ఎన్నికల్లో మొదటి నుంచి ఆధిక్యంలో ఉన్న ఆయన ప్రకాశ్‌రాజ్‌పై విజయం సాధించారు. జాయింట్ సెక్రటరీగా మంచు విష్ణు ప్యానల్‌కు చెందిన గౌతమ్ రాజు విజయం సాధించగా, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రకాశ్ రాజ్ ప్యానల్ నుంచి శ్రీకాంత్ అధిక ఓట్లతో గెలుపొందారు. వైస్ ప్రెసిడెంట్‌గా మంచు విష్ణు టీమ్ నుంచి పృథ్వీ రాజ్ విజయం సాధించారు. వెరసీ 'మా' యుద్ధం ముగిసింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో మంచు కుటుంబాన్ని విజయం వరించింది. పాతికేళ్ల చరిత్ర ఉన్న 'మా' అసోసియేషన్‌లో ఈ రకంగా ఎన్నికలు ఎప్పుడూ జరగలేదు. సా?ధారణ ఎన్నికలను తలపించేలా జరిగిన 'మా' ఎన్నికలు ప్రతి ఒక్కరి దృష్టినీ ఆకర్షించాయి. ఇరు ప్యానళ్లలో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. అందరూ అనుకున్నట్లుగానే విష్ణుపై మంచు కురిసింది. ఫైనల్‌గా అధ్యక్షుడిగా మెరిశారు. అ?త్యధిక మెజారిటీతో అధ్యక్ష పదవి మంచు విష్ణుని వరించింది. ఆఫీస్ బ్యారర్స్‌లో విష్ణు ప్యానల్‌కు ఆరు సీట్లు దక్కితే.. ప్రకాశ్‌రాజ్ ప్యానల్‌కు రెండు సీట్లు లభించాయి. ఈసీ సభ్యుల్లో 11 మంది ప్రకాశ్‌రాజ్ ప్యానల్ నుంచి గెలుపొందగా, ఏడుగురు విష్ణు ప్యానల్ నుంచి గెలిచారు. ఆదివారం ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకూ జరిగింది. స్టార్ హీరోలంతా ఉదయాన్నే ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకు ముందు ప్రచార కార్యక్రమాల్లో మాటల తూటాలు పేల్చుకున్న ఇరు ప్యానల్ సభ్యులు పోలింగ్ కేంద్రంలో ఎంతో అన్యోన్యంగా ఉన్నారు. కుటుంబాలను దూషించేకునే వరకూ వెళ్లిన ప్యానళ్లు ఉన్నయాన్నే ఆలింగనం చేసుకుని జనాల్ని ఆశ్చర్యపరి చాయి. ఓటింగ్ ప్రక్రియలో ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ రెండు ప్యానళ్లు సంయమనం పాటించాయి.

**విష్ణుకు కలిసొచ్చిన అంశాలు...**

మొదట 'మా' ఎన్నికల పట్ల అంత ఆసక్తి చూపించని మోహన్‌బాబు చిరంజీవి సపోర్ట్ ప్రకాశ్‌రాజుకి ఉందని తెలిసి ప్రెస్టీజియస్‌గా తీసుకుని విష్ణుకు అండగా నిలబడ్డారు. స్వయంగా ఆయనే రంగంలో దిగి చక్రం తిప్పారు. తనకు సపోర్ట్‌గా నిలిచిన నరేశ్ లోకల్.. నాన్ లోకల్ అనే అంశాన్ని లేవనెత్తడం, తెలుగువారి ఆత్మగౌరవం అంటూ చేసిన క్యాంపెయిన్, మ్యానిఫెస్టోలో చెప్పిన విద్యా, ఉపాధి తదితర అంశాలు కూడా విష్ణుకు కలిసొచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ఆర్టిస్ట్‌లను సైతం ఫ్లైట్ టికెట్స్ వేసి ఓట్ల కోసం రప్పించడం కూడా విష్ణుకు ప్లస్ పాయింట్ అని చెప్పాలి. ఫలితంగా విష్ణు 'మా' అధ్యక్ష పదవి బాధ్యతలు తీసుకోనున్నారు.







## బొగ్గు కొరత లేదు: కేంద్రమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. విపక్షాలే వదంతులు సృష్టిస్తూ.. రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. అయితే ఈ ప్రకటనపై ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా మండిపడ్డారు. ఏప్రిల్, మే నెలల్లో దేశంలో క్సిజన్ కొరత ఏర్పడిన సమయంలో కూడా కేంద్రం ఇలాగే మాట్లాడిందని సిసోడియా విమర్శించారు. అప్పుడు ఆక్సిజన్ కొరత లేదన్నారు. ఇప్పుడు బొగ్గు కొరత లేదంటున్నారు. మా ముఖ్యమంత్రి లేఖ రాసుండకూడదంటూ ఈ సంక్షోభాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అంటూ సిసోడియా ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు గుజరాత్, పంజాబ్. రాజస్థాన్. ఢిల్లీ, తమిళనాడు తదితర రాష్ట్రాలు బ్లాకవుట్ ఆందోళనలు లేవనెత్తాయి. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీకి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. ఢిల్లీకి విద్యుత్ సరఫరా చేసే కేంద్రాలకు బొగ్గు సరఫరా జరిగేలా చూడాలని కోరారు. ఈ బొగ్గు కొరత కారణంగా బిహార్, రాజస్థాన్, జార?ండ్ వంటి రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో ఏకంగా రోజుకు 14 గంటలపాటు కరెంటు కోతలు విధిస్తున్నారు. అయితే దీనికి కారణం బొగ్గు కొరత కాదని కేంద్ర ప్రభుత్వం ఎదిస్తోంది.

## విశాఖ ఆ ఆరుగురిలో సర్వే టెన్షన్

విశాఖపట్టణం, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ వైసీపీలో అంతర్గత సర్వే టెన్షన్ పుట్టిస్తోందా? ఎమ్మెల్యేల పనితీరుకు హైకమాండ్ గీటురాయి పెట్టిందా? ఈ నివేదికలు కొందరు శాసనసభ్యుల భవిష్యత్‌ను నిర్దేశిస్తాయా? నెగెటివ్ స్కోర్ ఉన్న ఎమ్మెల్యేలు ఎవరు? పార్టీ నేతలు ఆరా తీస్తున్నారా2019 ఎన్నికల్లో తెలుగుదేశం కంచుకోటలను బద్దలు కొట్టింది వైసీపీ. ఉత్తరాంధ్ర రాజకీయాలకు గేట్ వేగా పిలుచుకునే విశాఖజిల్లాలో 11 అసెంబ్లీ సీట్లు.. మూడు ఎంపీ స్థానాలను కైవశం చేసుకుంది. అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్ల కాలంలో నియోజకవర్గాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించేందుకు ప్రత్యేక వ్యవస్థ నడుస్తోంది. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు.. ప్రభుత్వ విధానాలపై ప్రజాభిప్రాయాన్ని వివిధ మార్గాల ద్వారా సేకరిస్తోంది. ఐతే, ఇప్పుడు నిర్వహిస్తున్న అంతర్గత సర్వే పూర్తిగా భిన్నమైందనే చర్చ అధికారపార్టీలో ఆసక్తికరంగా మారిందిరెండున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీని, నాయకత్వాన్ని సిద్ధం చేస్తోంది వైసీపీ హైకమాండ్. ఇటీవల కొన్ని సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించాయట. లేటెస్ట్‌గా ప్రశాంత్ కిశోర్ టీమ్ విశాఖలో సర్వే ప్రారంభించినట్టు ప్రచారం జరుగుతోంది. పీకే బృందం సేకరిస్తున్న అంశాలేంటనేది పార్టీలో చర్చగా మారింది. జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేల పనితీరు, స్థానిక పరిస్థితులకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారట. పార్టీ తరఫున నిర్వహిస్తున్న సర్వేలో చాలా జాగ్రత్తలు పాటిస్తున్నారట. పాదయాత్ర కంటే ముందు నుంచి పార్టీలో సభ్యత్వం కలిగిన కేడర్, లీడర్ల నుంచి మాత్రమే ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. వారిచ్చే సమాచారమే పక్కా అనే అభిప్రాయం ఉందట. ఇటీవల కొందరు వైసీపీ నేతలు తమ అభిప్రాయాలను బాహాటంగానే వెల్లడిస్తున్నారు. ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్నవారికి నామినేటెడ్ పదవుల భర్తీలో అన్యాయం జరిగిందనే చర్చ ఉంది. ఇక యంత్రాంగం తమ మాటకు విలువివ్వడం లేదని కొందరు ఎమ్మెల్యేలలో అసంతృప్తి ఉంది. చిన్నపాటి పనులు కూడా చేయించుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారట. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు పార్టీ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. ఎమ్మెల్యేల పనితీరు.. నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టత.. అంతర్గత వ్యవహారాల ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నారట. దీంతో నెగెటివ్ స్కోర్ వచ్చే ఎమ్మెల్యేలు ఎవరన్నది ఆసక్తిగా మారింది. ఆ జాబితాలో ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. ఈ ఆరుగురిలో ఒకరు సీనియర్ ఎమ్మెల్యే కాగా.. మిగలిన వారు ఫస్ట్ టైమ్ శాసన సభ్యులుగా చెబుతున్నారు. గ్రేటర్ విశాఖ పరిధిలో రెండు, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో నాలుగుచోట్ల ప్రతికూల వాతావరణం ఉందని చర్చ నడుస్తోంది. ఎన్నికల ఫలితాలు, అంతర్గత విభేదాలు కొందరు ఎమ్మెల్యేలకు నెగెటివ్ స్కోర్ మూటగట్టాయనేది ఓ వాదన. అధికారికంగా చెప్పకపోయినా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం రెఫరెండంగానే భావించిందట.

## డాక్టర్ నందిగం ఆశీష్ బాబు , స్వప్న లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: హౌఇటీవల వివాహమైన ప్రజా పాలన తెలుగుహౌ దినపత్రిక గుంటూరు జిల్లా ఇంచార్జ్ నందిగంహౌ సుధీర్ బాబు, స్టెల్లా గ్రేస్ కుమారుడు డాక్టర్ నందిగం ఆశీష్ బాబు, స్వప్న లకు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సుధీర్ బాబు నివాసంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నందిగం సుధీర్ బాబు కుటుంబ సభ్యులు లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో నందిగం రాజశేఖర్ బాబు,హౌ నందిగం సుధాకర్ బాబు, ఎంహౌ జె నిరీక్షణ రావు, కావూరు నాదన్, నందిగంహౌ అనుష్ బాబు, వైసీపీ నాయకులు గాబ్రియల్, నేలటూరి మురళి తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు

విజయవాడ అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12వ తేదీ మంగళవారం మూలానక్షత్రం రోజున సరస్వతి దేవి అవతారం లో దర్శనమిస్తున్న కనకదుర్గ అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నరన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లుచేసి సిద్ధంగా ఉండాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. వాణిమోహన్ తెలిపారు. ముఖ్యమంత్రి దుర్గగుడికి విచ్చేసే కార్యక్రమానికి చేయవలసిన ఏర్పాట్లపై దేవాదాయ, పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ వాణిమోహన్ ఆదివారం ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు,నాల్గు గంటల మధ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు ఆలయానికి రానున్నారన్నారు. ఇంద్రకీలాద్రికి చేరుకునే ముఖ్యమంత్రికి, రాష్ట్ర మంత్రులకు,ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు దేవాదాయశాఖ తరపున స్వాగతం పలకడం జరుగుతుందని. అనంతరం ముఖ్యమంత్రిని చిన రాజగోపురం వద్దకు తోడ్కొని వస్తామన్నారు. అక్కడ ఆలయ స్థానాచార్యులు



ముఖ్యమంత్రికి పరివేష్టితం నిర్వహిస్తామని అన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు విచ్చేసే ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అంతరాలయంలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అంతరాలయంలో ముఖ్యమంత్రివర్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, అనంతరం వేద ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలు అందచేయటం జరుగుతుందని అన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఆలయ వేద పండితులు ముఖ్యమంత్రికి పరివేష్టితం, పూర్ణకుంభస్వాగతం, పూజలు నిర్వహించడం, శేష వస్త్రాలు సమర్పించడం సంబంధించి తదితర కార్యక్రమాలకు ముందుగానే కావలసినవి సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో డి భ్రమరాంబ, ఏసిపి హనుమంతరావు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్ర కుమార్, రీజనల్ జాయింట్ కమిషనర్ సాగర్ బాబు, సీత డైరెక్టర్ రామచంద్రరావు, అన్నవరం, పెనుగంచిప్రోలు, ద్వారకాతిరుమల దేవస్థానాల కార్య నిర్వహణాధికారులు త్రినాధ రావు, మూర్తి, సుబ్బారెడ్డి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతు అమరవీరులకు కు నివాళి



గుడివాడ, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: కిసాన్ సంయుక్త మోర్చా దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో సుందరయ్య భవన్లో రైతుల అమరవీరులకు కు నివాళులు అర్పించారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా రాజీనామా చేయాలని అతని కొడుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని విద్యుత్తు సంస్కరణ బిల్లును రద్దు చేయాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న పోరాటంలో ఈ నలుగురు రైతులు బిజెపి కేంద్రమంత్రి అనుచరులు పొట్టన పెట్టుకున్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి , రైతు నాయకులు సిహెచ్ సుబ్రహ్మణ్యేశ్వర రావు ,ఆర్ మనోహర్ రెడ్డి ,ఇ సి ఐ టి యు పట్టణ కార్యదర్శి టీ లక్ష్మణరావు సిహెచ్ శివ నాగమల్లేశ్వరరావు , ఐద్వా కార్యదర్శి పీ రజిని పిడిఎం నాయకులు మనీ మిత్ర విజయ్ కుమార్ చలపతిరావు శాంతా చారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## పొదుపు సంఘాల మహిళలకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఏలూరు అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో జరిగిన రెండవ విడత వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని పొదుపు సంఘాల మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు , జెడ్పీటీసీ శ్రీమతి నిట్టా లీలానవకాంతం , ఎంపీపీ శ్రీమతి బొమ్మనబోయిన సుమలత , దెందులూరు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ శ్రీ కామిరెడ్డి నాని , సొసైటీ ప్రెసిడెంట్, ఎంపీటీసీలు , పోతునూరు సర్పంచ్ బొదుల స్వరూపు మరియు వైస్ సర్పంచ్ వార్డ్ నెంబర్లు పోతునూరు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల సర్పంచులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్ఆర్ ఆసరా: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



వత్సవాయి అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: మహిళలకు ఆర్థిక చేయూత ను ఇవ్వడం ద్వారా వారి కుటుంబా ల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథ కాలను అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గ య్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అ న్నారు. ఆదివారం వత్సవాయి గ్రామంలోని జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాలలో వత్సవాయి మండల సమై ఖ్య ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆస రా పథకం ద్వారా రెండవ విడత రుణమాఫీ చెక్కుల ను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా ని యోజకవర్గంలో 5454 డ్వాక్రా సంఘాల మహిళలకు రూ. 48.15 కోట్ల రూపాయల రుణమాఫీ డబ్బులను జమ చేయడం జరిగిందన్నారు. వత్సవాయి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 1422 డ్వాక్రా సంఘాలకు ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ ఆస రా పథకం ద్వారా రెండవ విడత గా రూ. 12.98 కోట్ల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందని, ఈ మొత్తాన్ని డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఏ కైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తెలిపారు. అనం తరం దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రప టానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్ర తినిధులు, డ్వాక్రా మహిళలు, వైఎస్ఆర్ సీపీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇషా మల్టీ స్పెషాలిటీ హా స్పిటల్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం నందు ఆదివారం ఉదయం ఇషా మల్టీ స్పెషాలిటీ హా స్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొని హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆస్పటల్ బాగా అభివృద్ధి చెందాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరుకుంటున్నట్లు తెలి పారు

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామ ర్శించిన మాజీ ఎమ్మెల్యే తాతయ్య



పెనుగంచిప్రోలు అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి:పె నుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెం దిన కాకుమాను అనిల్ , అదేవిదంగా జగ్గయ్యపేట మండ లం బండిపాలెం గ్రామానికి చెందిన జవ్వాజిచెన్నయ్య అనారోగ్యం కారణంగా విజయవాడ అ అ సురక్ష హా స్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు విషయం తె లుసుకుని టీడీపీ జాతీయ కోశాధికారి %డ% మాజీ ఎమ్మె ల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విజ యవాడ సురక్ష హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శిం చి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ను అడిగి తెలుసు కున్నారు.వారు త్వరగా కోలుకొని క్షేమంగా ఇంటికి రావాలని కోరుకున్నారు

## అత్యంత ఘనంగా శ్రీవారి దివ్య తిరు కళ్యాణమహెూత్సవము



చీరాల(ఒంగోలు) అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల అమరావారివీధిలోని శ్రీలక్ష్మీ భవన సమాజంలో, 92వ శ్రీదేవి నవరాత్రి మహెూత్సవముల సందర్భముగా, శ్రీ లక్ష్మీ శ్రీ శృంగారంపార్థసారథిఆచార్యస్వామి వారి శిష్యబృందంతో, తిరుమలలో శ్రీవారికళ్యాణం జరుగువిధముగా, శ్రీవారి దివ్య తిరు కళ్యాణమహెూత్సవము నిర్వహించారు. శ్రీలక్ష్మి భవన సమాజకమిటీ అధ్యక్షులు. వల్లంపట్ల శివసుబ్రమణ్యం, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి



వేడా. బాలకృష్ణమూర్తి, ఉప కోశాధికారి వల్లంశెట్టి. శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు పచ్చిపులుసు కృష్ణప్రసాదరావు, ఉపకార్యదర్శి నాగవరపు వెంకటేశ్వరరావు, కమిటీసభ్యుల ఆధ్వర్యంలో, పునర్నిర్మాణ దాతలు కాకరపర్తి శివసత్యనారాయణ(సూరత్ సత్యం భాయ్), ఆదిలక్ష్మి దంపతుల పర్యవేక్షణలో, శ్రీవారి దివ్య తిరు కళ్యాణమహెూత్సవము నిర్వహించారు. అన్నపూర్ణా దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. విశేష పూజలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేకించి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఏటూరు గ్రామంలో అక్రమ మద్యం పట్టివేత



చందర్లప్షాడు అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో ఏటూరు అనే గ్రామంలోఇద్దరు వ్యక్తుల నుండి 49 మద్యం సీసాలను స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకొని కేసు నమోద్ను చేసి నిందితులను విచారిస్తున్న ట్లుఎస్సై ఏసోబు ఒక ప్రక టనలో తెలిపారు .

## హంసలదీవి బీచ్ ని సందర్శించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి



కోడూరు అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: కోడూరు మండలం హంసలదీవి సాగరతీరాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హంసలదీవి సముద్ర సింకు వద్ద నుంచి బోటు షికారుచేసి కృష్ణ సాగర సంగమం చేరుకున్నారు. మడ చెట్ల మధ్య ప్రయాణాన్ని తీరంలోని అందాలను వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. తిరుగుప్రయాణంలో హంసలదీవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లంకె రామ్మోహన్ రావు, మెరైన్ రైటర్ రెహమాన్ జానీ, అటవీశాఖ,మెరైన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సందర్శించిన సామినేని విమలభాను




పెనుగంచిప్రోలు అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి:గ్రా మంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మణిపాల్ హాస్పి టల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్నిప్రభుత్వ విప్ఉదయభాను సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ విమలభానుసందర్శించి ఏర్పాట్లు పరిశీలించి పేదలకు అందిస్తున్న ఉ చిత వైద్య సేవలు గురించి డాక్టర్లను ఆడిగి తెలు సు కుని, తదనంతరం దసరా నవ రత్నాలు సంధర్భంగా స్థానిక శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ దేవా ల యం లో అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి సీని యర్ నాయకులు వేల్పుల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 11,అక్టోబరు 2021

# జీవనశైలి మారితేనే మనుగడ


భూవాతావరణం పరిశోధనకు భౌతిక నమూనాలను రూపొందించిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారం లభించింది. జపనీస్ శాస్త్రవేత్త సుకురో మనాబె, జర్మన్ వైజ్ఞానికుడు క్లాస్ హాజల్‌మాన్, ఇటాలియన్ విజ్ఞాని జార్జియో పారిసిలకు ఈ గౌరవం లభించింది. భూవాతావరణ సంక్లిష్టతలు, మానవాళి వాటిని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయమై మన అవగాహనకు మనాబె, హాజల్‌మాన్ పరిశోధనలు పునాదులు వేశాయి. వాతావరణ విపరీత పోకడలను నియంత్రించేందుకు ఆ అవగాహన మనకు తోడ్పడుతోంది. గణిత నమూనాల సహాయంతో మానవ చర్యల వల్ల భూమి వేడెక్కుతున్న తీరుతెన్నులను హాజల్‌మాన్ కచ్చితంగా అంచనావేయగలిగారు. వాతావరణ మార్పులను నియంత్రించేందుకు శీఘ్ర చర్యలు చేపట్టవలసిఉందని ఈ ముప్వురి పరిశోధనలు ప్రభుత్వాలను, సమాజాలను అప్రమత్తం చేస్తున్నాయి. వాతావరణ మార్పులకు కారణమవుతున్న హరిత గృహవాయు ఉద్గారాలను అరికట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా సకల దేశాల ప్రభుత్వాలు, సమస్త సమాజాలు సమైక్యంగా రేపటి నుంచే పటిష్ఠచర్యలు చేపట్టినప్పటికీ వాతావరణ ముప్పు నుంచి మన ధరిత్రి బయటపడలేదు. గత శతాబ్దాలలో కాలుష్యకారక వాయువుల ఉద్గారం తీవ్రస్థాయిలో ఉండడమే మనలను వెంటాడుతున్న ఆ మహావిపత్తుకు ప్రధాన కారణమని చెప్పక తప్పదు. 'గ్లోబల్ క్లైమేట్ రిస్క్ ఇండెక్స్-%--%2021' ప్రకారం వాతావరణ మార్పులకు అత్యధికంగా ప్రభావితమవుతున్న పది దేశాలలో భారత్ ఒకటి. భూతాపం ఒక డిగ్రీ సెంటీగ్రేడ్ పెరుగుదల పర్యవసానాలను భారత్ ఇప్పటికే చవిచూస్తోంది. 'పగళ్లన్నీ పగిలిపోయే' వడగాడ్పులు, కుండపోత వర్షాలు, వరదలు, తుపానులు, సముద్ర?మట్టాల పెరుగుదలతో దేశవ్యాప్తంగా అసంఖ్యాక ప్రజల జీవితాలకు, జీవనాధారాలకు, భౌతిక ఆస్తులకు ఎనలేని నష్టం వాటిల్లుతోంది. ఈ పర్యవసానాలు మరింత తీవ్రమయ్యే అవకాశముందని నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. 2100 సంవత్సరం నాటికి మనదేశం తన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 3 నుంచి 10 శాతాన్ని నష్టపోవచ్చు. వాతావరణ మార్పుల వల్ల పేదరికం 2040 సంవత్సరం నాటికి 3.5 శాతం మేరకు అధికమవుతుందని ఒక ప్రామాణిక అధ్యయనంలో వెల్లడయింది. వాతావరణ సంబంధిత అపాయాలు, అసమానతలు, దారిద్ర్యం పెచ్చరిల్లిపోవడం ఖాయమని ఆ అధ్యయనం స్పష్టం చేసింది. మనదేశంలో వినియోగం, జీవనశైలి మార్పుల మూలంగా తలసరి హరితగృహ వాయు ఉద్గారాలు నిరంతరం పెరిగిపోతూ ఉన్నాయి. ఇంధనంగా సంప్రదాయ జీవ ద్రవ్యం (వంటచెరకు ఇందుకొక ఉదాహరణ) వినియోగం పట్టణ, నగరాల చుట్టుపక్కల ప్రాంతాలలో చాలా అధికస్థాయిలో ఉంది. అదే సమయంలో ఆధునికీకరణ, పట్టణీకరణ ప్రక్రియలు విద్యుత్ వినియోగాన్ని విపరీతంగా పెంచివేస్తున్నాయి. మన సమాజం ఆధునిక వినియోగదారు సమాజంగా పరిణమిస్తోందనేది స్పష్టం. శిలాజ ఇంధనాల వినియోగం హెచ్చు స్థాయిలో ఉండడం వల్లే వాతావరణ మార్పు అపాయం పెరిగిపోతోంది. శిలాజ ఇంధనాల స్థానంలో ఆధునిక శక్తి వనరులను ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకతను ఇది స్పష్టం చేస్తోంది. అప్పుడు మాత్రమే కాలుష్యకారక వాయువుల ఉద్గారాలు తగ్గిపోతాయి. ఇది సంభవించాలంటే విద్యుదుత్పత్తి, రవాణా, ఆహార ఉత్పత్తి, గృహావసరాలకు విద్యుత్ వినియోగం మొదలైన రంగాలలో భారీ మార్పులు జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. అయితే జీవనశైలులు, వినియోగం తీరుతెన్నులలో తగుమార్పులు రాని పక్షంలో హరితగృహ వాయు ఉద్గారాలు తగ్గే అవకాశం ఎంతమాత్రం లేదు. సరుకులు, సేవలకు డిమాండ్ అత్యధికంగా ఉన్నప్పుడు వాటి ఉత్పత్తి కూడా చాలా హెచ్చుస్థాయిలో ఉండడం సహజం. ఉత్పత్తి కార్యకలాపాలకు సహజవనరులను ఉపయోగించుకోవడం కూడా చాలా అధికంగా ఉంటుంది. ఈ క్రమం అంతా కాలుష్య కారక వాయువుల ఉద్గారాలు మరింతగా అధికమయ్యేందుకు దోహదం చేస్తాయనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే జీవనశైలులు, వినియోగ తీరుతెన్నులలో మార్పులు అవసరమని పలువురు గట్టిగా చెబుతున్నారు. వాతావరణ మార్పు సమస్యను సమర్థంగా ఎదుర్కొనేందుకు వ్యవస్థలవారీ, సమాజవ్యాప్త పరివర్తన చాలా అవసరం. విధానాలు, సాంకేతికతలు, జీవనశైలులు, పౌరసమాజంలో మౌలికమార్పులు రావడం చాలా ముఖ్యం. ఆర్థికాభివృద్ధిలో అసమానతలు, అభివృద్ధి చెందుతున్న వినియోగ సమాజంలో పలు సమస్యలకు దారితీస్తాయి. ఒకవైపు ఆధునిక సాంకేతికతలు, అధునాతన సేవలు వర్ధిల్లుతుండగా మరో వైపు పేదరికం, పోషకాహారలోపం, ఆరోగ్యసమస్యలు, సామాజిక వెలివేతలు, సహజవనరుల విధ్వంసం మొదలైనవి పెరిగిపోతాయి. ఈ వైరుధ్యం ఇప్పుడు మన సమాజంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని మరి చెప్పనవసరం లేదు. వివిధ సామాజిక సమూహాల జీవనశైలి భావనలు విభిన్న రీతుల్లో రూపుదిద్దుకుంటున్నాయి. అంటే పర్యావరణం, వాతావరణ మార్పులకు సంబంధించిన సమస్త విషయాల పట్ల వివిధ సామాజికవర్గాల వారి దృక్పథాలు భిన్నంగా ఉంటున్నాయి. అవి అలానే కొనసాగుతాయని కూడా చెప్పి తీరాలి. విభిన్నవర్గాల వారి చర్యలలో పరిమాణాత్మక, గుణాత్మక మార్పులు ఏ స్థాయిలో ఉన్నా అవన్నీ పర్యావరణాన్ని విధిగా ప్రభావితం చేస్తాయి. ఆ ప్రభావాల సమష్టి ఫలితమే వాతావరణ మార్పులు అనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. తలసరి ఉద్గారాలను పరిశీలిస్తే మనదేశ ఉద్గారాలు, ప్రపంచ సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ప్రపంచ ఉద్గారాలలో 7.1 శాతం మన దేశంలోనే జరుగుతున్నాయి. తలసరి ఉద్గారాలు 2.47 టిసిఒ 2ఇ (టన్స్ ఆఫ్ కార్బన్ డై ఆక్సైడ్ ఈక్విలెంట్). ప్రపంచ తలసరి సగటు 6.45 టిసిఒ2ఇ. చాలా విషయాలలో వలే ఇక్కడ కూడా అభివృద్ధి చెందిన దేశాలు, భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశం మధ్య చాలా వ్యత్యాసం ఉంది. అంటే వాతావరణ మార్పులను నియంత్రించడంలో అభివృద్ధి చెందిన దేశాలే ఎక్కువ బాధ్యత వహించితీరాలి. భారత్‌లో 20 శాతం సంపన్న కుటుంబాలు, పేద కుటుంబాలతో పోల్చితే మొత్తం కార్బన్ ఉద్గారాలలో 7 శాతానికి కారణమవుతున్నాయి. పేద కుటుంబాలు తమ ఆదాయంలో అధిక మొత్తాన్ని ఆహారం, విద్యుత్‌కు వినియోగించడం కద్దు. ఈ కుటుంబాలు కారణమవుతున్న ఉద్గారాలకు ఆహారం, విద్యుత్ వినియోగాలే ప్రధాన కారణాలు. ఇక సంపన్న కుటుంబాలు ప్రైవేట్ వాహనాలు, మన్నికైన వస్తువులు, తృణధాన్యేతర ఆహారానికి అధికంగా వ్యయం చేస్తున్నాయి. ఈ విషయాలు స్పష్టం చేస్తున్నదేమిటి? సంపన్న కుటుంబాలవారే హరిత గృహ వాయు ఉద్గారాలకు ఎక్కువ బాధ్యులు అని కదా. కనుక వాతావరణ మార్పులను నియంత్రించడంలో సంపన్నులే ఎక్కువ బాధ్యత వహించాలి. ఈ వాస్తవం ప్రపంచవ్యాప్తంగా సకల సంపన్న కుటుంబాలకే కాకుండా సంపన్నదేశాలకూ సంపూర్ణంగా వర్తిస్తుంది సంపన్నవ్యక్తులు ఎక్కడి వారైనా సరే, అంతకంటే ముఖ్యంగా సంపన్నదేశాలు తమ జీవనశైలులను మార్చుకోవడం ద్వారా మాత్రమే వాతావరణ మార్పుల నియంత్రణకు ఎక్కువ దోహదం చేయగలుగుతాయి. మరి ఇది జరుగుతుందా? నిజానికి ఇదే, వాతావరణ మార్పులకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా సామాన్య మానవుడి ముందున్న ఒక పెద్ద సవాల్.

# బ్రిటన్‌లో చమురు, ఆహార కొరత




గత ఐదు సంవత్సరాలుగా భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు బ్రిటన్ వదలి వెళుతున్నారనే సూచనలు వెలువడినప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. ఇల్లు తగులబడుతుంటే బావి తవ్వేందుకు పూనుకున్నట్టు ఇప్పుడు అనేక సంస్థలు వేతనాలు పెంచుతూ కార్మికులను ఆకర్షించేందుకు పూనుకున్నాయి. ఈలోగా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. బ్రిటన్‌లో చమురు, గ్యాస్ పుష్కలంగా ఉన్నప్పటికీ వాటిని బంకుల్లోకి చేర్చేందుకు అవసరమైన ట్యాంకర్లను నడిపే డ్రైవర్ల కొరత కారణంగా సరఫరాలో తీవ్ర సమస్య తలెత్తింది. దీంతో ఆసుపత్రులు, ఆహార, వస్తు దుకాణాల వంటి రవాణా సంబంధిత రంగాలన్నీ ప్రభావితం అయ్యాయి. అనేక దుకాణాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. దీనికి ప్రభుత్వ విధానాలే కారణం అని అందరూ వేలెత్తి చూపుతున్నారు. ఐరోపా యూనియన్ నుంచి బ్రిటన్ విడిపోయేందుకు (బ్రెగ్జిట్) నిర్ణయించుకున్న సమయంలో పర్యవసానాల మంచి చెడ్డలను పాలకులు బేరీజు వేయలేదనే అభిప్రాయం వెల్లడవుతోంది. వలస విధానంలో భాగంగా ఆఫ్రికా దేశాల నుంచి కూడా వలసలను అనుమతించారు. పది సంవత్సరాల వ్యవధిలో 4 శాతం వలస కార్మికులు పెరిగారు. దీంతో స్థానికులకు అవకాశాలు తగ్గి అసంతృప్తి తలెత్తింది. తమ దుస్థితికి ఐరోపా యూనియన్‌లో ఉండటమే కారణమని భావించి దానికి వ్యతిరేకత తెలిపారు. తమ పలుకుబడితో ఇతర దేశాలతో ప్రత్యక్ష ఒప్పందాలు చేసుకోవటం లాభదాయకంగా ఉంటుందని కార్పొరేట్లు కూడా విడిపోవటానికి మద్దతు ఇచ్చారు. స్థానికుల అసంతృప్తిని తగ్గించేందుకు ఇతర దేశాల నుంచి నైపుణ్యం తక్కువగా ఉండే కార్మికులను అనుమతించకూడదని బ్రిటన్ నిర్ణయించింది. అదే ఇప్పుడు వ్యవసాయం, కోళ్లు, పశు పెంపకం వంటి రంగాలలో పని చేసే కార్మికులు, డ్రైవర్ల కొరతకు దారి తీసింది. ఇతర ఉద్యోగాలతో పోల్చితే డ్రైవర్లకు ఇచ్చే వేతనాలు తక్కువ. పని భారం ఎక్కువ. తగినంత గౌరవం కూడా లేకపోవటంతో స్థానికులు వాటి పట్ల మొగ్గ చూపటం లేదు. బయటివారికి అవకాశం లేదు. ఈ ఏడాది జూన్-ఆగస్టు మాసాల మధ్య పది లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని జాతీయ గణాంక సంస్థ వెల్లడించింది. సంస్థ వివరాల ప్రకారం గతేడాది మార్చి నెలాఖరుకు ఉన్న సంఖ్యతో పోల్చితే భారీ వాహనాలను నడిపే ఐరోపా యూనియన్ డ్రైవర్ల సంఖ్య పదహారు వేలు తక్కువగా ఉంది. బ్రిటన్ రవాణా అసోసియేషన్ చెబుతున్నదాని ప్రకారం మొత్తం లక్ష మంది కార్మికుల కొరత ఉంటే వారిలో ఇరవై వేల మంది విదేశీయులని వెల్లడించారు. డ్రైవర్లు లేక కొన్ని వస్తువుల కొరత ఏర్పడి రెస్టారెంట్లు, పబ్‌లు, సూపర్ మార్కెట్లను అనేక చోట్ల మూసివేశారు. కొన్ని చోట్ల సిబ్బంది కొరత కూడా తోడైంది. కరోనా సమయంలో స్వదేశాలకు వెళ్లిన కార్మికులు కొందరు తిరిగి రాకపోవటం కూడా పరిస్థితిని దిగజార్చింది. కరోనా కారణంగా ప్రభుత్వం వారానికి 20 పౌండ్లు (రూ.2020) ఇవ్వటం కూడా కార్మికుల కొరతకు దారి తీసిందని కొందరు చెబుతున్నారు. పదిన్నర వేల మంది ట్రక్కు డ్రైవర్లు, ఐదు వేల మంది కోళ్ల పరిశ్రమలో పని చేసే విదేశీ కార్మికులకు తాత్కాలిక వీసాలు ఇవ్వాలని బ్రిటన్ సర్కార్ నిర్ణయించింది. కార్మికుల కొరత కారణంగా కొన్ని చోట్ల పంటలను పొలాల్లోనే వదలి వేస్తున్నారని, ఆహార పంటలు పనికి రాకుండా పోతున్నాయని వార్తలు వచ్చాయి. క్రిస్మస్ సందర్భంగా పెరిగే గిరాకీ కోసం టర్కీ కోళ్లను ప్రత్యేకంగా పెంచుతారు, ఈసారి వాటి కొరత ఏర్పడుతుందని భావిస్తున్నారు. తాము కరోనా మహమ్మారి నుంచి బయట పడ్డామని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ తన భుజాలను తానే తట్టుకున్నాడు. ప్రస్తుత పరిస్థితికి బ్రెగ్జిట్ కారణమని కొందరు భాష్యం చెబుతున్నారు. అది పూర్తిగా వాస్తవం గాకపోయినా ప్రస్తుత సమస్య తీవ్రతరం అయ్యేందుకు బ్రెగ్జిట్ దోహదం చేసిందని మరికొందరు సూత్రీకరణ చేస్తున్నారు. నిజానికి బ్రిటన్ కన్సర్వేటివ్ పార్టీ ఎంచుకున్న ఆర్థిక నమూనాయే దీనికి మూలం అని చెప్పవచ్చు. ఆకస్మికంగా ఎదురయ్యే షాక్‌లను తట్టుకొనేందుకు దేశ ఆర్థిక వ్యవస్థ తగినదిగా లేదు. 2008లో తలెత్తిన సంక్షోభ సమయంలో బ్యాంకుల బలహీనతలు వెల్లడయ్యాయి. ఆ సమయంలో కార్పొరేట్ సంస్థలు తగిన నిధులు కలిగి ఉండటంతో నష్టాలను పూడ్చుకున్నాయని, ఇప్పుడు కంపెనీల వద్ద తగినన్ని నిధులు లేకపోవటం వలన ఉత్పాదక గొలుసు ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొన్నదని చెబుతున్నారు. ప్రతి దేశం ఇలాంటి సమస్యలతో ఉన్నప్పటికీ బ్రిటన్ ఎక్కువగా ప్రభావితమైందని తాజా పరిస్థితి వెల్లడించింది. గత ఐదు సంవత్సరాలుగా భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు బ్రిటన్ వదలి వెళుతున్నారనే సూచనలు వెలువడినప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. ఇల్లు తగులబడుతుంటే బావి తవ్వేందుకు పూనుకున్నట్టు ఇప్పుడు అనేక సంస్థలు వేతనాలు పెంచుతూ కార్మికులను ఆకర్షించేందుకు పూనుకున్నాయి. ఈలోగా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ముందస్తు ప్రణాళిక, ఏర్పాట్లకు, వాటి నిర్వహణకు పెట్టుబడులు అవసరం గనుక వాటి జోలికి పోకుండా ఇప్పటికి గడిస్తే చాలన్నట్లుగా గత కొంత కాలంగా వ్యవహరిస్తున్నారు. చలికాలం వస్తే గ్యాస్ వినియోగం పెరుగుతుంది. ప్రస్తుతం గత దశాబ్ది కాలంలో కనిష్ఠ స్థాయిలో నిల్వలున్నాయి. దేశ నిల్వ సామర్థ్యంలో 70 శాతం కలిగిన రఫ్ అనే కేంద్రాన్ని 2017లో మూసివేశారు. నిల్వ కేంద్రాల నిర్వహణకు అవసరమైన రాయితీలు ఇచ్చేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తున్న కారణంగా ప్రయివేటువారు కూడా ముందుకు రావటం లేదు. నాలుగు లేదా ఐదు రోజుల చలికాలానికి అవసరమైన నిల్వలు మాత్రమే బ్రిటన్‌లో ఉన్నాయి. దేశంలో 8,300 చమురు బంకులు ఉంటే వాటిలో ఐదు వేల వరకు మూత బడ్డాయి. పందుల వధశాలల్లో కార్మికుల కొరత కారణంగా రైతులు ఇటీవలి కాలంలో లక్షా 20 వేల జీవాలను వధించి పారవేసినట్లు జాతీయ పందుల పెంపకదారుల అసోసియేషన్ ప్రకటించింది. విదేశీ వలస కార్మికులతో తక్కువ వేతనాలతో పని చేయించుకొనే పద్ధతి నుంచి ఎక్కువ వేతనాలతో నిపుణులైన స్థానిక కార్మికులతో పని చేయించుకొనే పద్ధతికి మారుతున్నట్లు చెప్పుకుంటున్నా అది అంత తేలిక కాదని అనేక మంది చెబుతున్నారు. 2008 నుంచి ఇప్పటి వరకు చిల్లర దుకాణాల సిబ్బంది వేతనాలు 44 శాతం పెరిగాయి, అయినా సిబ్బంది కొరత వెంటాడుతూనే ఉంది. వేతనాలు పెరుగుతున్నందున అంతర్జాతీయ మార్కెట్లో పోటీ, ఎగుమతుల సమస్య కూడా తలెత్తనుంది. చమురు సంక్షోభం, పందుల వధ వంటి పరిణామాలు బ్రెగ్జిట్ అనంతర సంధి దశలో తప్పదని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ చెప్పాడు. ఇలాంటి సమస్యలను మిగతా ఐరోపా దేశాలు ఎదుర్కోవటం లేదు ఎందుకంటే గిరాకీని బట్టి ప్రత్యేక సమస్య తలెత్తుతుందని సమర్థించుకున్నాడు. బ్రిటన్‌లో తలెత్తిన ఈ కొరతలు ఎంత కాలం ఉంటాయో తెలియదు. క్రిస్మస్ నాటికి పరిస్థితి ఒక కొలిక్కి రానట్లయితే కొత్త పరిణామాలు, పర్యవసానాలకు దారి తీసే అవకాశం ఉంది. ఇది బ్రిటన్ స్వయంకృతం అన్నది వాస్తవానికి దగ్గరగా ఉంటుంది.

# రైతు హత్యలపై దొంగాట !




ఇటువంటి హింసాత్మక సంఘటన జరిగేలా రెచ్చగొట్టిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇందుకు బాధ్యులు. పైగా ఇందులో స్వయంగా ఆయన కుమారుడి ప్రమేయం వుంది. వెంటనే ఆయన్ని పదవి నుండి తొలగించడం ప్రధాని, ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. కానీ ఇదేమీ జరగలేదు. రైతుల హత్యలను ఖండిస్తూ ప్రధాని గానీ కేంద్ర హోం మంత్రి గానీ ఒక్క ప్రకటన చేయలేదు. ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరి లో ఆందోళన జరుపుతున్న రైతులపై అక్టోబరు 3వ తేదీన జరిపిన దారుణమైన దాడి గత పది మాసాలుగా జరుగుతున్న రైతాంగ ఉద్యమంపై కొత్త స్థాయి హింసను చూపింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా తేని ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి హాజరవడం కోసం ఉత్తరప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య వచ్చారు. ఆయన పర్యటనకు వచ్చిన సందర్భంగా రైతులు ఆందోళన చేస్తున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి రావాల్సిన ప్రాంతానికి సమీపంలో రైతులు గుమిగూడారు. ఈలోగా అజయ్ మిశ్రాకి చెందిన కారులో ఆయన కుమారుడు ఆశిష్ మిశ్రా వున్న కారు ముందు రాగా వెనుక కార్ల కాన్వాయ్ రైతుల పైకి దూసుకు వెళ్ళింది. ఈ ఘోరమైన దాడిలో నలుగురు రైతులు మరణించగా, పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిలో కిసాన్ నేత తేజిందర్ సింగ్ విర్క్ కూడా వున్నారు. కాగా దూసుకు వచ్చి బోల్తా పడిన కారులో వున్న నలుగురిని చావబాదడంతో వారు కూడా చనిపోయారు. ఘటన జరిగిన వెంటనే ఆశిష్ మిశ్రా సమీపంలోని పొలాల వెంబడి పరిగెత్తి ఎలా పారిపోయాడో అక్కడున్న రైతులు వివరించారు. వ్యవసాయ చట్టాలు, రైతాంగ ఆందోళనలపై మోడీ ప్రభుత్వ వైఖరి కఠినతరమవుతున్న నేపథ్యంలో ఈ దాడి చోటు చేసుకున్నది. అంతకు ఒక వారం రోజుల ముందు, ప్రధాని ఒక వార్తా పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ, వ్యవసాయ చట్టాలను గట్టిగా సమర్థించుకున్నారు. ఆ చట్టాలను వ్యతిరేకించడం ద్వారా 'మేథోపరమైన నిజాయితీ'ని, 'రాజకీయ మోసాన్ని' ప్రదర్శిస్తున్నారంటూ ప్రతిపక్షాలను విమర్శించారు. ఆ వెనువెంటనే హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ బిజెపి కిసాన్ మోర్చాలో ప్రసంగించారు. వివిధ ప్రాంతాల్లో బృందాలుగా ఏర్పడి, ఆందోళన జరుపుతున్న రైతాంగంపై 'టిట్ ఫర్ టాట్' విధానాన్ని అనుసరిస్తూ లాఠీలు ఎత్తాల్సిందిగా వలంటీర్లకు పిలుపిచ్చారు. లఖింపూర్ ఖేరి కేసులో, సెప్టెంబరు 25న మంత్రి అజయ్ మిశ్రా రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఆందోళన జరుపుతున్న రైతాంగంపై హింసకు దిగుతామంటూ బెదిరించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే రైతులపై ఈ దాడి జరిగింది. రైతాంగ ఉద్యమం ఉధృతంగా అలాగే కొనసాగుతుండడం, దాన్ని నిరోధించలేకపోవడం పట్ల బిజెపి మంత్రులు, నేతల్లో తీవ్రంగా అసహనం పెరిగిపోయినట్లు వారి ప్రకటనలే చెబుతున్నాయి. అంతకు ముందు, హర్యానాలో, కర్నాల్ సమీపంలో టోల్ ప్లాజా వద్ద ఆందోళనకారులపై పోలీసులు దారుణమైన రీతిలో లాఠీచార్జి చేసిన తర్వాత ఖట్టర్ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. అంతకు ముందు, పోలీసు వలయాన్ని ఛేదించడానికి యత్నించిన రైతుల తలలు పగలగొట్టండి అంటూ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆయుష్ సిన్హా పోలీసులకు పిలుపిచ్చారు. దిగ్భ్రాంతి కలిగించే ఈ సంఘటన తర్వాత, సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో రైతులు కర్నాల్ వద్ద మినీ సెక్రటేరియట్‌ను దిగ్బంధించారు. నాలుగు రోజుల తర్వాత, పాలనా యంత్రాంగం వెనక్కి తగ్గి రైతుల ప్రధాన డిమాండ్లను ఆమోదించింది. జ్యుడీషియల్ విచారణ జరపాలని, మరణించిన రైతు కుటుంబానికి నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలని, అధికారి సిన్హాను శలవుపై పంపాలని రైతులు ప్రధానంగా డిమాండ్ చేశారు. లఖింపూర్ ఖేరి సంఘటన తర్వాత వేలాదిమంది రైతులు అక్కడ గుమిగూడారు. దాంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కిసాన్ నేతలతో చర్చలు జరిపిన తర్వాత కీలకమైన డిమాండ్లలో కొన్నింటిని ఆమోదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంత్రి కుమారుడి చర్యలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అందులో ఒకటి. దానికి ప్రభుత్వం వారం రోజులు గడువు కావాలని కోరింది. మరణించిన వారి కుటుంబాలకు రూ.45 లక్షల నష్టపరిహారం, గాయపడిన వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్ట్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపిస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించింది. అయితే పోలీసులు నిష్పాక్షికంగా విచారణ నిర్వహిస్తారా లేదా అనేది చూడాల్సి వుంది. ప్రతీసారి, రైతాంగ ఉద్యమాన్ని అణచి వేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం పోలీసులను ప్రయోగిస్తోంది. ఇతర పద్ధతులనూ ఉపయోగిస్తూ వస్తోంది. రైతులు కూడా వాటిని తిప్పి కొడుతున్నారు. ఢిల్లీ ఆ చుట్టుపక్కల జనవరి 26 సంఘటనల తర్వాత నెలకొన్న ధోరణి ఇదే. ఉక్కు పిడికిలితో అణచివేయడం, పోలీసు అకృత్యాలకు ఆదిత్యనాథ్ ప్రభుత్వం పెట్టింది పేరు. దాడి జరిగిన మరుసటి రోజు లఖింపూర్ ఖేరికి వెళ్ళేందుకు ప్రయత్నించిన ప్రతిపక్ష నేతలను అడ్డుకుంది, వారిని నిర్బంధించింది. రాష్ట్రంలో పలు చోట్ల, ఈ సంఘటనకు వ్యతిరేకంగా శాంతియుత నిరసనలు జరిపేందుకు ప్రయత్నించినా ప్రభుత్వం అనుమతించలేదు. ఇటువంటి హింసాత్మక సంఘటన జరిగేలా రెచ్చగొట్టిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇందుకు బాధ్యులు. పైగా ఇందులో స్వయంగా ఆయన కుమారుడి ప్రమేయం వుంది. వెంటనే ఆయన్ని పదవి నుండి తొలగించడం ప్రధాని, ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. కానీ ఇదేమీ జరగలేదు. రైతుల హత్యలను ఖండిస్తూ ప్రధాని గానీ కేంద్ర హోం మంత్రి గానీ ఒక్క ప్రకటన చేయలేదు. రెండు రోజుల తర్వాత ప్రధాని లక్నోలో పర్యటించినపుడు కూడా ఈ సంఘటన గురించి ప్రస్తావించలేదు. లఖింపూర్ ఖేరి వద్ద రైతుల ఆందోళనపై జరిగిన హింస అనేది పాలక పార్టీ నిరాశా నిస్పృహలతో పాల్పడిన చర్యలో భాగమే. ఇలాంటి హింస రైతాంగ పోరాటాన్ని ఏమాత్రమూ తగ్గించలేదు.

# ప్రజా సంక్షేమాన్ని అడ్డుకుంటున్న చంద్రబాబు



## మహిళ సంక్షేమం, స్వావలంబన, సాధికారతే ధ్యేయంగా జగనన్న అడుగులు
### మూడో రోజు 'వైఎస్సార్ ఆసరా' సంబరాలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : మహిళల సంక్షేమం, స్వావలంబన, సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. దుర్గాపురంలోని ఎస్ టి వి ఆర్ పాఠశాలలో మూడో రోజు వైఎస్సార్ ఆసరా సంబరాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కరీమున్నీసా, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొండాయిగుంట మల్లేశ్వరితో కలిసి శాసనసభ్యులు పాల్గొన్నారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. మహిళలకు జగనన్న అందించిన దసరా కానుక వైఎస్ఆర్ ఆసరా అని అభివర్ణించారు. మహిళలకు సుస్థిర ఆదాయ కల్పనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అక్కచెల్లెమ్మలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను కల్పించడంతోపాటు సాంకేతిక, బ్యాంకింగ్ రంగాలలో శిక్షణనిచ్చి జీవనోపాధిని కల్పించడం జరుగుతోందన్నారు. చంద్రబాబు హయాంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన అక్కచెల్లెమ్మలు.. నేడు నలుగురికి ఉపాధి కల్పిస్తున్న వ్యాపారులుగా మారారన్నారు. వైఎస్సార్ ఆసరా తొలి విడత ద్వారా సెంట్రల్ లో 3,251 గ్రూపులకు 28 కోట్ల 38 లక్షల 58వేల 530 రూపాయలు డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అందించినట్లు మల్లాది విష్ణు గారు తెలిపారు. రెండోవిడతలో 3,405 గ్రూపులకు 29 కోట్ల 45 లక్షల 25 వేల 458 లబ్ధి చేకూర్చామన్నారు. రెండు విడతల్లో కలిపి మొత్తం రూ. 57 కోట్ల 83 లక్షల 83 వేల 958 రూపాయలు మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు అందించడం జరిగిందన్నారు. 27 వ డివిజన్ లో రెండో విడతకు సంబంధించి 96 గ్రూపులకుగాను రూ. 83 లక్షల 89 వేల 170 రూపాయలు డ్వాక్రా మహిళల ఖాతాలలో జమ చేశామన్నారు. అదే విధంగా 28 వ డివిజన్ లో 75 గ్రూపులకు సంబంధించి రూ. 70 లక్షల 47 వేల 95 రూపాయలు, 29వ డివిజన్ కు సంబంధించి 139 గ్రూపులకు గానూ రూ. కోటి 7 లక్షల 22 వేల 583 రూపాయలను నేరుగా డ్వాక్రా మహిళలకు లబ్ధి చేకూర్చామన్నారు. నవశకం కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి అన్ని సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పేదరిక నిర్మూలన ధ్యేయంగా పని చేస్తున్నట్లు మల్లాది విష్ణు గారు తెలిపారు. దీని ద్వారా నియోజకవర్గంలో 35 వేల మంది మహిళలకు వైఎస్సార్ ఆసరా ద్వారా పారదర్శకంగా లబ్ధి చేకూర్చామన్నారు. కానీ అక్కచెల్లెమ్మలకు అందించే సంక్షేమంపై కూడా ఎల్లో మీడియా విషం చిమ్ముతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు కుట్రలను ప్రతి ఒక్క మహిళ తిప్పికొట్టాలన్నారు. ప్రతి ఒక్క గ్రూపులోని 10 మంది సభ్యులు యూనిట్ గా ఏర్పడిన నాడే అభ్యున్నతి సాధించగలరని, ఏ రంగంలోనైనా రాణించగలరని మల్లాది విష్ణు గారు సూచించారు. పేద ప్రజలకు మంచి జరుగుతుంటే చంద్రబాబు అండ్ కో ఓర్వలేకపోతున్నారని మల్లాది విష్ణు గారు మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి గారిని ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక చివరకు సామాన్యుడికి అందిస్తున్న ఇళ్లపై రాజకీయాలు చేసే స్థాయికి దిగజారారన్నారు. అధికారంలో ఉండగా అడ్డదారిలో సంపాదించిన అవినీతి ధనాన్ని.. పేదల సంక్షేమాన్ని అడ్డుకునేందుకు కోర్టులలో కేసులు వేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న తప్పిదాలకు 30 లక్షల మంది పేదలు సొంత ఇళ్లకు దూరమవుతున్నారని.. వారిపై వేలాది రూపాయల అద్దెభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాపం ముమ్మాటికి చంద్రబాబుదేనని మల్లాది విష్ణు గారు అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెనుమత్స శిరీష, ఎండీ షాహినా సుల్తానా, కొంగితల లక్ష్మీపతి, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణి, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## లఖింపూర్ ఖేరి ఘటనపై రాష్ట్రపతిని కలిసేందుకు కాంగ్రెస్ సిద్ధం!
### అనుమతి కోరుతూ రాష్ట్రపతి భవన్‌కు లేఖ

దిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి : లఖింపూర్ ఖేరి ఘటనకు సంబంధించిన వాస్తవాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలోని ఏడుగురు సభ్యుల బృందం రాష్ట్రపతిని కలవనున్నట్లు తెలిపింది. ఇందుకోసం అనుమతి కోరుతూ రాష్ట్రపతి భవన్ తాజాగా లేఖ రాసింది. ఈ బృందంలో రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకా గాంధీ వాద్రా, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఏకే ఆంటోని, మల్లిఖార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, గులాం నబీ ఆజాద్, అధీర్ రంజన్ ఛౌదురి రాష్ట్రపతిని కలువనున్నారు. 'లఖింపూర్ ఖేరిలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో నలుగురు రైతులతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు కారణమంటూ రైతులు, ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారు. ఆశిష్ మిశ్రతోపాటు ఆయన అనుచరులు స్వయంగా వాహనం నడుపుకుంటూ తమపైకి దూసుకొచ్చినట్లు రైతులు చెబుతున్నారు. అయినప్పటికీ నిందితులతోపాటు కేంద్ర మంత్రిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు' అని రాష్ట్రపతి భవన్‌కు రాసిన లేఖలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఈ నేపథ్యంలో లఖింపూర్ హింసకు సంబంధించిన వాస్తవాలతో కూడిన పూర్తి సమాచారాన్ని రాష్ట్రపతి ముందుంచేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్రపతి భవన్‌ను కోరింది. ఇక ఈ కేసులో భాగంగా కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రను సుదీర్ఘంగా విచారించిన యూపీ పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. తాజాగా ఆయనను కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది..

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుప్ కుమార్ గోస్వామికి ఘనంగా వీడ్కోలు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి 10 అక్టోబరు:ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి చతీస్గడ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్నఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈమేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో చతీష్ఘడ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామికి ఫుల్ కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా బదిలీపై వెళు తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి మాట్లాడుతూ లీగల్ ప్రొపెషన్ అనేది క్లిష్టమైన మరియు పలు సవాళ్ళతో కూడిన వృత్తి అని పేర్కొన్నారు. హార్డు వర్కుకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని యువ న్యాయవాదులంతా గమనించాల్సిన అవసరం ఉందని ఆయన హితవు చేశారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు అందరూ సామాజిక న్యాయం భావాలను పూర్తిగా అర్ధం చేసుకోవాల్సిన అసరం ఉందని సూచించారు. గత ఏడాదిన్నర కాలానికి పైగా కోవిడ్ పరిస్థితులు దృష్ట్యా వర్చువల్ విధానంలో కోర్టులు పనిచేస్తూ ప్రజలకు తగిన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అందుకు కృషి చేస్తున్న సహచర న్యాయమూర్తుల తోపాటు న్యాయవాదులు న్యాయరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి అభినందనలు తెలిపారు. సమాజంలోని ప్రజలందరిలో న్యాయవ్యవస్థపై అవగాహన కలిగించడం తోపాటు లీగల్ లిటరసీని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఉందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి స్పష్టం చేశారు. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయడం తనకు ఆనందంగా ఉందని ఇందుకు సహకరించిన సహచర న్యాయమూర్తులు సహా అందరికీ పేరుపేరున ధన్యనాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరాం మాట్లాడుతూ గత ఎనిమిది మాసాలుగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి మెరుగైన రీతిలో పనిచేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించారని కొనియాడారు. వివిధ అంశాల్లో ముఖ్యంగా న్యాయాధికారులను,ప్రభుత్వాన్ని,ప్రభుత్వ అధికారులను అన్ని విధాలా మార్గదర్శనం చేశారని పేర్కొన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో ఎపి హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.జానకీ రామిరెడ్డి,బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గంటా రామారావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,అదనపు అడ్వకేట్ జనరల్,రిజిస్ట్రార్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌశల్. కౌశల్.. కౌశల్... కౌశల్ 2021వచ్చేసింది
### రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బహుమతులు అందుకునే సువర్ణావకాశం

చీరాల(ఒంగోలు)అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: : ప్రభుత్వ పాఠశాలల్లో నిబిడీకృతమైన సృజనాత్మక ఆలోచనలు వెలికితీసి, ప్రోత్సాహం ఇచ్చేందుకు భారతీయ విజ్ఞాన మండలి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభాన్వేషణ పోటీ యే కౌశల్.భారతీయ విజ్ఞానమండలి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాస్త్ర సాంకేతికమండలి(ఆప్కాస్ట్) సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8,9 మరియు 10వ తరగతి విద్యార్థులలో ప్రతిభాన్వేషణలో భాగంగా క్విజ్ మరియు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీ నిర్వహించనున్నారని, ఆంధ్రప్రదేశ్ సైన్స్ కమ్యూనికేటర్ పవని భానుచంద్రమూర్తి తెలిపారు. ఈ మేరకు భారతీయ విజ్ఞాన మండలి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్.అవధాని ఒక ప్రకటన విడుదల చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ, జిల్లాపరిషత్, మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌశల్ క్విజ్ లో పాల్గొనదలచినవారు, 15 నవంబర్, 2021 లోపు, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ బీవీ మాప్ డాట్ ఓఆర్జీ వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని. ప్రాథమిక స్థాయి పరీక్ష ఆన్లైన్లో డిసెంబర్ 8న , జిల్లా స్థాయి పోటీలు 29 డిసెంబర్ న , రాష్ట్ర స్థాయి పరీక్ష 2022 జనవరి 22న నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు (టీం లకు) నగదు బహుమతి, సర్టిఫికెట్, జ్ఞాపిక అందజేస్తారని అవధాని తెలిపారు. ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన టీంకు రూ.5000 లు, అలాగే ద్వితీయం, తృతీయం బహుమతులు సాధించిన టీమ్ లకు రూ.3000 లు, రూ.2000లు నగదు బహుమతులు అందజేయనున్నామని అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లలో రూ.3000లు ప్రథమ బహుమతి గానూ, రూ.2000లు, రూ.1000లు ద్వితీయం, తృతీయం బహుమతులుగానూ అందించనున్నార న్నారు. క్విజ్ టీమ్ ఎంపికకోసం 8,9,10 తరగతుల విద్యార్థుల కి ఆన్లైన్లో ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారన్నారు. 8,910 తరగతుల విద్యార్థులలో పాఠశాల స్థాయిలో విజయంసాధించిన విద్యార్థులని, ఒక టీమ్ గా ఎంపిక చేసి తరువాత జిల్లా స్థాయికి పంపబడతారన్నారు. జిల్లాస్థాయిపోటీల్లో గరిష్టంగా 36టీమ్‌లు ఎంపిక చేస్తారన్నారు. (అత్యధికమార్కుల ప్రాతిపదికన),8,9,10 తరగతుల సైన్స్, గణితంలో మరియు విజ్ఞానశాస్త్రంలో భారతీయుల కృషి మెటీరియల్ చదవాలని అన్నారు. బహుమతులు గా జ్ఞాపిక ,సర్టిఫికెట్ ,నగదు అందజేస్తామని చెప్పారు. ఇవ్వబడిన థీమ్ లలో ఒక దానిపై విద్యార్థి పోస్టర్ తయారు చేసి, పోస్టర్ ప్రెజెంటేషన్ చేసి, వివరించాలని. 8 మరియు 9 తరగతుల వారు పాల్గొనవచ్చు. ఒక స్కూల్ నుండీ ఇద్దరికి మాత్రం అవకాశం ఉందన్నారు. 1.జీవ వైవిధ్య సంరక్షణ,2.జల సంరక్షణ, 3.వాతావరణ మార్పులు-పర్యావరణ పరిరక్షణ అంశాలపై పోటీ ఉంటుందని తెలిపారు. బహుమతులు గా జ్ఞాపిక ,సర్టిఫికెట్ ,నగదు అందజేస్తామని చెప్పారు. పై రెండు పోటీలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకి మాత్రమేనని అన్నారు - ప్రభుత్వం, ప్రవేటు స్కూళ్ల






విద్యార్థుల కోసం మరో పోస్టర్ పోటీ స్వాతంత్ర్య దినోత్సవ అమృతోత్సవాలు పురస్కరించుకుని 1.ఆచార్య జగదీష్ చంద్ర బోస్ జీవితము-పరిశోధనలు,2. ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే జీవితము-పరిశోధనలు, 3.ఐ. ఏ. సి.ఎస్.,కోల్కటా, 4.ఐ. ఐ. ఎస్.సి,బెంగుళూరు లపై, పోస్టర్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. గణితం ,సైన్స్ బోధిస్తున్నఉపాధ్యాయులు, స్కూల్‌స్థాయిలో కో-ఆర్డినేటర్ లుగా వ్యవహరించి విద్యార్థులని ప్రోత్సహించడానికి, కృషి చేయాలని కోరుతున్నామన్నారు. వివరాలకు 9493313271, 9440507133, 9963922087 నంబర్లను సంప్రదించవలసినదిగా ఆప్ కాస్ట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ వై.అపర్ణ, భారతీయ విజ్ఞాన మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ వి.ఎన్.అవధాని, కార్యదర్శి ప్రొఫెసర్ జి.ఆర్.కె.శాస్త్రి తెలిపారు.





## దాత సహకారంతో చిల్డ్రన్ పార్క్ మరమ్మత్తులు

చీరాల(ఒంగోలు) అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: : స్థానిక ఎన్ ఆర్ అండ్ పి యం హై స్కూల్ వెనుక వైపు ఉన్న చిల్డ్రన్ పార్కులో,పిల్లలు ఆటలు ఆడే పలు పరికరాలు, మరమ్మతులకు గురవడంతో ,చీరాల ఇంజనీరింగ్ కళాశాలల సీఈవో, వాకర్ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖరోటేరియన్ వలివేటి మురళికృష్ణ స్పందించారు. ఆయా పరికరాల మరమ్మతుల నిమిత్తం రూ 25,000 ఆర్థిక సహకారం అందించారు. వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దేగల తిరుపతిరావు,అధ్యక్షులు అమరా వీరాంజనేయులు, కార్యదర్శి పోలుదాసు రామకృష్ణ తదితరుల పర్యవేక్షణలో,వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చిల్డ్రన్ పార్క్ మరమ్మతులు చేయించారు. వలివేటి మురళికృష్ణ ఆర్థిక సహకారంతో, వాకర్స్ కూర్చోవడానికి వీలుగా, 8 సిమెంట్‌బెంచీలుతయారు చేస్తున్నామని, ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పోలుదాసు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత చీరాల ఇంజనీరింగ్ కళాశాలల సీఈఓ వలివేటి మురళీ కృష్ణ, దేగల తిరుపతిరావు, అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ,గుర్రం బద్రీనాథ్,చింతా రమేష్, మద్దు వెంకట సుబ్బారావు, చారుగుళ్ళ గురు ప్రసాద్,నారాయణరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఐఎన్ఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పేదలకు, నిరాశ్రయులకు ఐఎన్ఏటి డబ్ల్యుసీఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంరక్షణ ద్వారా ఉచిత మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం అభినందనీయమని మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు వర్ధన్ అన్నారు. ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురు, పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఐఎన్ఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మధ్యాహ్న భోజన పథకానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా పేద వాళ్లకు, నిరాశ్రయులకు ఆహార పొట్లాలను పంపిణీచేశారు. తదనంతరం విష్ణు మాట్లాడుతూ నగరంలో 10 ప్రాంతాలలో సంరక్షణ ద్వారా ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని పేద వాళ్లకు, నిరాశ్రయులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ ఆర్గనైజేషన్ కు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఏపీ కోఆర్డినేటర్ లిస్సి రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విష్ణు కి కృతజ్ఞతలు తెలిపారు. ఆకలి రహిత భారతదేశాన్ని నిర్మించే ఉద్దేశంతో ఈ సేవా ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రప్రథమంగా కేరళ రాష్ట్రంలో ఆకలితో ఉన్న వారిని ఆదుకోవడం జరిగిందని గత 7సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తం చేయాలని తమిళనాడు రాష్ట్రంలో చెన్నైపట్నంలో 10 లంచ్ బాక్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇదే విధంగా ప్రతి రాష్ట్రంలో ప్రతి నగరంలో ఈ లంచ్ బాక్సులను ఏర్పాటు చేయాలని తలంపుతో ఉన్నామన్నారు. అలాగే ఈ సంస్థ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణలోని హైదరాబాదులో, ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో కూడా లంచ్ బాక్సులు ఏర్పాటు చేశామని అందుకు వి.ఎమ్.సి సహకారం కూడా లభించిందన్నారు. కార్యక్రమంలో శ్రీ విద్యా మండలి ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు, ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ టీవీఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్, రైల్వే స్టేషన్, జింఖానా మైదానం, బి.ఆర్.టీ.సీ రోడ్డు పరిసర ప్రాంతాలలో పేదలకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత కొన్ని నెలలుగా 100మందికి పైగా పేదలకు, బాలలకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దాత పిన్నంటి సన్యాసమ్మ, పిన్నంటి పైడి అప్పడు జ్ఞాపకార్థం వారి కుమారుడు పిన్నంటి సుబ్రహ్మణ్యం సహకారంతో అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్థిలాలని ఆకాక్షించారు. దాతలు సహకరిస్తే మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు, దత్తి జ్యోతి, గద్దల ధనలక్ష్మి, వెంకట లాస్య శ్రీ ఏనుగుల వెంకట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కష్ట కాలంలో కూడా ఆగని సంక్షేమ పథకాలు

## మహిళలు ఆర్థిక పరిపుష్టిని పెంపొందించాలానే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం 'వైఎస్సార్ ఆసరా' సంబరాలలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పశ్చిమ నియోజక వర్గ పరిధిలోని భవానిపురం లారీ స్టాండ్ నందు 40, 43, 45 డివిజన్లకు సంబందించి ఏర్పాటు చేసిన 2వ విడత వై.ఎన్.ఆర్ ఆసరా సంబరాల కార్యక్రమములో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్లతో కలసి పాల్గొన్నారు. ఈ వేడుకలలో మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఋణ మాఫీ చేస్తానని వై.ఎస్. జగన్ తన పాద యాత్రలో ఇచ్చిన హామీలను వై.ఎస్.ఆర్ ఆసరా పథకం ద్వారా జగనన్న ప్రభుత్వం 4 విడతలుగా బ్యాంక్ ల వారికీ జమ చేయుట జరుగుతుందని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమాన్నికి పెద్ద పీట వేసి, మహిళలకు ఇచ్చిన హామీని నేరవేర్చుటలో ఈ ప్రభుత్వం రెండోవ విడత వై.ఎస్.ఆర్ ఆసరా సంబరాలు నిర్వహించుట ఏంతో సంతోషకరమని, ఈ సంబరాలు మనకు ముందే దసరా పండుగ తీసుకువచ్చున ముఖ్యమంత్రి గారికి మహిళలు అందరి తరపున ధన్యవాదాలు తెలియజేసారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి, పెన్షన్ భరోసా, వై.ఎస్.ఆర్ ఆసరా వంటి అనేక సంక్షేమ పథకములు నిరాటంకంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని అన్నారు. 297 గ్రూపులకు 1 కోటి 29 లక్షల రూపాయల చెక్కును మేయర్ కార్పోరేటర్లతో కలసి గ్రూప్ సభ్యులకు అందజేసారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 2 మరియు 6వ డివిజన్లకు సంబందించి చైతన్య స్కూల్ గ్రౌండ్స్ నందు జరిగిన వై.ఎస్.ఆర్ ఆసరా సంబరాలలో తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వై.ఎస్.ఆర్.సి.పి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్లతో కలసి 223 గ్రూపులకు రూ. 2,23,26,959/-రూపాయలు చెక్కును అందించుట జరిగింది. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు, యు.సి.డి సిబ్బంది, వైఎస్సార్ సీపీ శ్రేణులు, పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలివిడిగా కమలం, జనసేన

నెల్లూరు, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ, జనసేనల మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్లుంది. రెండు పార్టీలూ విడివిడిగానే తమ కార్యక్రమాలను చేపడుతుండటం దీనికి సంకేతాలని చెప్పాలి. ఒకరిపై ఒకరికి నమ్మకం లేదు. అయితే ఇప్పుడిప్పుడే బయటపడే అవకాశం లేదు. కానీ సమయం కోసం ఇద్దరూ వెయిట్ చేస్తున్నట్లే కన్పిస్తుంది. పొత్తు ధర్మాన్ని పాటించడం లేదని ఇద్దరూ అభిప్రాయపడుతుండటమే ఇందుకు ప్రధాన కారణంగా చూడాలి.పరిషత్ ఎన్నికల్లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన టీడీపీతో పొత్తు పెట్టుకుంది. వైసీపీని అధికారంలోకి రానివ్వకుండా ఉండేందుకే ఈ పొత్తు పెట్టుకున్నామని చెబుతున్నా, అదే జిల్లాకు చెందిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి తెలియకుండానే పొత్తులు కుదిరిపోయాయి. దీనిపై జనసేన అధినాయకత్వం మాత్రం తమతో సంప్రదించకుండానే స్థానిక నాయకత్వం నిర్ణయం తీసుకుందని చెప్పి తప్పించుకుంటోంది.ఇక కార్యక్రమాలు కూడా విడివిడిగానే చేస్తున్నాయి. పొత్తు కుదిరిన తొలినాళ్లలో రెండు పార్టీలు కలసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసేవి. అయితే ఈ మధ్యకాలంలో మాత్రం ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహారం సాగుతుంది. జనసేన ఈ నెల 2వ తేదీన రోడ్ల మరమ్మతులకు శ్రీకారం చుట్టింది. బీజేపీ తో చర్చించకుండానే ఈ కార్యక్రమాన్ని జనసేన ప్రకటించింది. ఇది కూడా బీజేపీలో అసంతృప్తికి ఒక కారణమంటున్నారు.దీంతో బీజేపీ కూడా తక్కువ తినలేదు. తమ కార్యక్రమాలను తాము చేసుకుంటున్నారు. ఈనెల 7వ తేదీన మత్స్య గర్జన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అది కూడా సొంతంగా నిర్వహించుకున్నారు. జనసేనతో కలసి నడిచే కన్నా సొంతంగానే బలపడటం బెటర్ అన్న ధోరణిలో బీజేపీ నాయకత్వం కూడా ఉంది. మొత్తం మీద జనసేనను బీజేపీ అనుమానం గా చూస్తుంది. అదే సమయంలో బీజేపీని జనసేన దూరం పెట్టాలని యోచిస్తుంది. ఇప్పటికిప్పుడు కాకున్నా ఎన్నికలు దగ్గరపడిన సమయంలో రెండు పార్టీల మధ్య కటీఫ్ తప్పదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# మాకు టిక్కెట్టు కావాలి....

విజయవాడ, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ లో పవన్ కల్యాణ్ ప్రభావం కన్పిస్తుందా? ప్రధానంగా జనసేనతో పొత్తు కుదుర్చుకుంటే తమ భవిష?యత్ ఏంటన్న బెంగ నేతలకు ఇప్పటి నుంచే పట్టుకుందా? అవును. ఇటీవల గత కొద్ది రోజులుగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను టీడీపీ నేతలు కలుస్తున్నారు. తమ ప్రాంతంలో పర్యటించాలని కోరుతున్నారు. దీనికి ప్రధాన కారణం జనసేనతో పొత్తు ఉంటుందనే వార్తలు రావడమే.నారా లోకేష్ వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపులో కీలకంగా మారతారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆయన ఆశీస్సులుంటేనే టిక్కెట్ అన్న అభిప్రాయం టీడీపీలో బలపడిపోయింది. మొన్నటి ఎన్నికల్లోనే నేతలు లోకేష్ చుట్టూ తిరిగి టిక్కెట్లు సంపాదించుకున్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడంతో టిక్కెట్ల కేటాయింపులో ఎటువంటి సమస్య రాలేదు. తాను అనుకున్న వారికి టిక్కెట్ అప్పగించారు.ఇక ఈసారి అలా కుదరదు. ఖచ్చితంగా టీడీపీ పొత్తులతో వెళ్లి తీరాల్సిందే. అది జనసేనతోనా? కమ్యునిస్టులతోనా? కాంగ్రెస్ తోనా? అన్నది పక్కన పెడితే పొత్తు మాత్రం గ్యారంటీ. దీంతో సీట్ల సంఖ్య తగ్గిపోతుంది. జనసేనతో పొత్తు కుదిరితే దాదాపు నలభై స్థానాలకు పైగానే ఆ పార్టీకి కేటాయించాల్సి ఉంటుంది. ఈ భయమే నారా లోకేష్ వద్దకు నేతలు క్యూ కట్టేలా చేస్తుంది. ప్రధానంగా జనసేనతో పొత్తు కుదిరితే కొన్ని ప్రాంతాల టీడీపీ నేతలకు ఎఫెక్ట్ తప్పదు.ముఖ్యంగా పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలతో పాటు విశాఖ, శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, అనంతపురం, చిత్తూరు వంటి ప్రాంతాల్లో జనసేన టిక్కెట్లను ఎక్కువ కోరే అవకాశముంది. ఇక్కడ మాత్రమే జనసేన కొంత బలంగా ఉండటంతో టీడీపీ కూడా అక్కడే వారికి టిక్కెట్ కేటాయించాల్సి ఉంటుంది. అందువల్లనే ఈ ప్రాంత టీడీపీ నేతల్లో భయం పట్టుకుంది. అందుకే తమ పరిస్థితి ఏంటన్న విషయాన్ని చర్చించేందుకు నారా లోకేష్ ను నేతలు కలుస్తున్నారని చెబుతున్నారు. జిల్లాల పర్యటనలకు ఆయనను ఆహ్వానిస్తున్నారు.

# కుల ధ్రువీకరణ పత్రం మంజూరులో జాప్యం ఎందుకు..?



పొన్నూరు: అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: దుగ్గిరాల ఎంపీపీ అభ్యర్థిని షేక్ జబీనా కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంలో దుగ్గిరాల తహశీల్దార్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పొన్నూరు తెదేపా నాయకులు అన్నారు. ఆదివారం తెదేపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత 15 రోజులుగా దుగ్గిరాల ఎంపీపీ అభ్యర్థిని షేక్ జబీనా బి.సి ఈ కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయమని దుగ్గిరాల తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నారు. 2007లో అప్పటి ప్రభుత్వం ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నెంబర 23 జారీ చేసింది అప్పటి నుంచి ముస్లింలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 4 శాతం రిజర్వేషన్ కొనసాగుతున్నాయి. అయితే ముస్లిమ్స్ లో సయ్యద్ బేగ్, పఠాన్ ఇంటి పేరుతో ఉన్న వారికి తప్ప మిగతా ముస్లిం లందరికి ప్రభుత్వం బి.సి ఈ రిజర్వేషన్లు కల్పిస్తుంది. రాజకీయాలలో ముస్లింలకు అరకొరగా ఉన్నత పదవులు రావడం జరుగుతుంది. అటువంటిది దుగ్గిరాల ఎంపీపీ అభ్యర్థిగా చిలుమూరు-1 ఎంపీటీసీ షేక్ జబినా బి.సి ఈ ముస్లిం కుల దృవీకరణ పత్రం మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని దుగ్గిరాల తహశీల్దార్ మల్లేశ్వరి అవమానించడమే, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడమేనన్నారు.అభ్యర్థి షేక్ జబీనా తన కుల ధ్రువీకరణ పత్రం మంజూరు విషయంలో లో హైకోర్టు ఆశ్రయించడంతో హైకోర్టు సూచనలతో గత్యంతరం లేని పరిస్థితుల్లో దుగ్గిరాల తహశీల్దార్ మల్లేశ్వరి షేక్ జబీనాను నిన్న తన కార్యాలయం పిలుచుకొని కుల ధ్రువీకరణ పత్రం మంజూరు విషయంలో 5 గంటల విచారించారు. కుల ధృవీకరణ విచారణ దరఖాస్తుదారుని చుట్టుపక్కల వారిని వారి బంధువులు విచారిస్తారు కానీ జాబీనా విషయంలో తహశీల్దార్ మల్లేశ్వరి దరఖాస్తుదారుని 5 గంటల పాటు విచారించడం చూస్తే తహశీల్దార్ అధికార దుర్వినియోగానికి ఏ విధంగా పాలు పడుతున్నారో అర్థం అవుతుందన్నారు. ఇంకనూ ఎంపీపీ అభ్యర్థిని తహశీల్దార్ మల్లేశ్వరి కుల దృవీకరణ పత్రం మంజూరు విషయంలో అసంబద్ధం అన్యాయం ఇకనైనా కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని ముస్లింలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కును కాలరాయొద్దని హెచ్చరించారు.ఈ సమావేశంలో పఠాన్ అహ్మద్ ఖాన్,శిలార్ బాష, అహ్మద్ ఖాన్, షేక్.న్యాయవాది బాజి సాహెబ్,గౌస్ పాల్గొన్నారు.

# నూతన ఎంపిపి గా ఎన్నికైన బషీర్ కు ఘన సన్మానం




కంచికచర్ల అక్టోబర్10 (ప్రజాపాలనప్రతినిధి)ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్ర జలకు చేస్తున్న మంచి పనులే రాష్ట్ర లోని అన్ని జి ల్లాల గ్రా మాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి రూపమని తెలంగాణ రాష్ట్రానికి చెందినహైదరా బా ద్ లోని ముషీరాబాద్ కార్పొరేటర్ నవీన్ గౌడ్ పే ర్కొ న్నారు కంచికచర్ల మండల పెండ్యాల గ్రామానికి చెం దిన షేక్ మాలక్ బషీర్ యం.పి.పి గాఘన విజ యం సాధించిన సందర్భంగా పటాన్ బస్తీ ముస్లిం సోదరు ల ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమం గావిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చే సిన కార్పొరేట్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్ రెడ్డి నవర త్నాల పథకాలు ద్వారా పేద ప్రజలకు అన్ని విధాల ఆ దుకోవడం వలనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది అన్నారు అలాగే యం.పి.పి. బషీర్ మా ట్లాడుతూ మండల పరిషత్ ఎన్నికల్లో వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ తారుపున యం.పి.పి గా నా ఘనవిజయ నికి కృష్ణ చేసిన నందిగామ శాసనసభ్యులు మొండి తోక జగన్మోహనరావు ఏపీ అడవి అభివృద్ధి సంస్థ చై ర్మన్ మొండితోక అరుణ్ కుమార్ కు ఎప్పుడురు ఋ పడి ఉంటానన్నారు అంతే కాకుండా ఘన విజ యా నికి సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృ త జ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సయ్యద్. మహ మ్మద్, ఖాదర్ బాబు, సదాత్, మహమ్మద్ ,ను సరత్, జిబ్రాన్, అజ్మల్, ఆసిఫ్, తదితరులు పాల్గొ న్నారు.

# చట్టాలపై అవగాహన ఉండాలి: మొవ్వ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ రమ్య




**ఘంటశాల,**అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలనీ మొవ్వ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ బి. రమ్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిదిలోని తాడేపల్లి గ్రామపంచాయితీ ఆవరణలో సర్పంచ్ పడమటి సీతామహాలక్ష్మీ అధ్యక్షతన న్యాయం విజ్ఞానం సదస్సు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొవ్వ మెజిస్ట్రేట్ రమ్య మాట్లాడుతూ చట్టాల పై అవగాహన ఉన్నప్పుడే సమస్యలు వచ్చినప్పుడు వాటిని దీటుగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలనేది స్పష్టంగా అర్థమౌతుందన్నారు. రాజీ చేసుకోదగ్గ కేసులు ఉన్నప్పుడు రాజీ పడటమే ఉత్తమ మార్గమనీ, రాజీ మార్గమే రాజ మార్గమన్నారు. అలాగే కక్షదారులు రాజీ పడే కేసులు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవాలన్నారు. లోక్‌అదాలత్‌ను పూర్తిగా సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అలాగే తల్లితండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదనీ, ఏదేని ప్రమాదం జరిగితే తల్లితండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుందనీ, ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. ఆమెతో పాటు మొవ్వ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి చిగురుపాటి వెంకటశివనాగమణి, న్యాయవాదులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ప్రతాప్, కోర్టు కానిస్టేబుల్ జి.వి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి: నున్న గ్రామంలో వైయస్సార్ ఆసరా సచివాలయ ఓపెనింగ్ పలు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయిలి. లికార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నవరం నియోజకవర్గ లిలిశాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ మోహన్ విజయవాడ రూరల్ మండలం 9 గ్రామాలకులి లిసంబంధించిన పొదుపు సంఘాల డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకులిలివైయస్సార్ ఆసరా చెక్కు ని రూరల్ మండలం నాయకుల చేతుల మీదగా అక్కాచెల్లెళ్లకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మ కోటేశ్వరరావు కోట్లు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్ వి ఆర్ విజయవాడ రూరల్ మండలం జడ్పిటిసి సభ్యులు కాకర్లమూడి సువర్ణ రాజు విజయవాడ రూరల్ మండలం ఎంపీపీ చెన్న ప్రసన్న కుమారి రూరల్ మండలం గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్స్ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జె.నివాస్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: నేడు నగరంలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జె.నివాస్. స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరిక్షా కేంద్రాని ఆదివారం జిల్లా కలెక్టర్ జె.నివాస్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సదుపాయాలను అభ్యర్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో 24 రూమ్ లో 576 మంది అభ్యర్థులు,రూమ్ కి 24 మంది అభ్యర్థులు చొప్పున పరీక్ష నిర్వహించారు.48 మంది ఇన్విజిలేటర్లు,రూమ్ కి 2 ఇన్విజిలేటర్స్ చొప్పున ఏర్పాటు చేశామని కలెక్టర్ కు అధికారులు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన జామర్లు, జనరేటర్, శానిటేషన్, మంచినీటి సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ నివాస్ తో పాటు ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, మోపిదేవి తాసిల్దార్ కే.మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద పరీక్షను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

# అక్రమంగా బుసకను తరలిస్తున్న 6 ట్రాక్టర్లు పట్టివేత



పిట్టలవానిపాలెం అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: అక్రమంగా బుసక ఇసుకను తరలిస్తున్న 6 ట్రాక్టర్లను పట్టుకున్నామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో బాపట్ల సీఐ శ్రీనివాసరావు తెలిపారు.ఆదివారం అయన మాట్లాడుతూ గుంటూరు అడిషనల్ సెబ్ ఎస్పీ వారి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలో దాడులు నిర్వహించగా బుసుక ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 6 ట్రాక్టర్లను పట్టుకొని ఆ వ్యక్తుల పై కేసు నమోదు చేసి చందోలు పోలీస్ స్టేషన్ కు ట్రాక్టర్లను అప్పగించామన్నారు.బాపట్ల సబ్ స్టేషన్ పరిధిలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో ఎవరైనా అక్రమంగా మట్టిని తరలించిన, నాటు సారా తయారు చేసి విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.సీఐ వెంట సబ్ సిబ్బంది ఉన్నారు.

# ఉత్తరప్రదేశ్ లో మరణించిన రైతులకు పుష్పాంజలి



పొన్నూరు : అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తరప్రదేశ్ లకింపూర్ లో వ్యవసాయం చట్టాలను రద్దు చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న యువ రైతాంగం పై కాల్పులు జరిపి హత్య చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కుమారుడు అజయ్ మిశ్రా ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ పేర్కొన్నారు. ఆదివారం పొన్నూరు ఐల్యాండ్ సెంటర్ లో అమరులైన రైతుల చిత్ర పాటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతుల పై జరిగిన దాడి పై మోడీ నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. ఎనిమిది మంది రైతులకు ప్రాణాలు పోవడానికి కారణమైన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ఆయన కుమారులను శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .రైతు సంఘం కార్యదర్శి ప్రభుదాసు నిమ్మకూరి రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నాయకులు ఇంతియాజ్ జక్క శ్రీనివాస్ రావు ముస్లిం లీగ్ పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి జోసఫ్ ఏఐటీయూసీ అరే రామారావు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వందనం ముస్లిం లీగ్ ఇండియన్ పార్టీ పొన్నూరు అధ్యక్షుడు కాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి బాబు డబుల్ సీట్లు...!



తిరుపతి, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ అధినేత చంద్రబాబు చూడని రాజకీయం.. చూడని ఎత్తుపల్లాలు లేవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఎక్కువ కాలం పని చేసిన ఘనత చంద్రబాబుకు ఉంది. అలాగే రాష్ట్ర విభజన తర్వాత కూడా నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు కొత్త రికార్డు సృష్టించారు. అలాంటి చంద్రబాబు తన రాజకీయం జీవితంలో ఎన్నడూ లేనివిధంగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కనీసం సొంత నియోజకవర్గంలోనూ పార్టీని గాడినపెట్టలేని పరిస్థితిలో చంద్రబాబు ఉన్నారా? అంటే అవుననే సమాధానమే విన్పిస్తుంది. దీంతో మున్ముందు టీడీపీ భవిష్యత్ ఏంటా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. ఐదేళ్లు అధికారం అనుభవించిన తర్వాత ఆయన ఎన్నికలకు వెళ్లారు. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీకి దారుణమైన ఫలితాలు వచ్చాయి. ఏపీలోని 175 అసెంబ్లీ స్థానాలకు గాను టీడీపీకి కేవలం 23సీట్లే దక్కాయి. దీంతో అధికారానికి దూరమైంది. ఇక జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక టీడీపీ క్రమంగా బలహీనమవుతూ వస్తోంది. టీడీపీ నుంచి గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలు జగన్ కు జై కొట్టారు. దీంతో ఆ పార్టీలో ఇప్పుడెంత మంది ఉన్నారనేది అర్థం కావడం లేదు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఇప్పటికే రెండేళ్ల పాలనను పూర్తి చేసుకున్నారు. ఆయన పాలనపై ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత కన్పించడం లేదు. రాష్ట్రంలోని ప్రతీఒక్కరూ ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నారు. దీంతో ప్రజలు ఆయన వెంటే నడుస్తున్నట్లు కన్పిస్తుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు చూస్తే ఈ విషయం ఇట్టే అర్థమైపోతుంది. చంద్రబాబు సొంత నియోజకవర్గంలోనూ వైసీపీ జెండానే ఎగిరింది. ఈ పరిస్థితులను బేరీజు వేసుకున్న చంద్రబాబు తాజాగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. కుప్పం నియోజకవర్గం తొలి నుంచి టీడీపీ కంచుకోట. ఇక్కడి నుంచి చంద్రబాబు వరుసగా గెలుస్తూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రాణిస్తున్నారు. టీడీపీ అధికారంలో లేకపోయినా పార్టీ బలంగా ఇక్కడ ఉండేది. అలాంటి కంచుకోటకు జగన్ సర్కారు హయాంలో బీటలు వారుతున్నాయి. కిందటి స్థానిక సంస్థల్లో వైసీపీ కుప్పంలో అత్యధిక స్థానాలు దక్కించుకోగా టీడీపీ కనీస పోటీ ఇవ్వలేకపోవడం ఇందుకు నిదర్శంగా కన్పిస్తుంది. దీంతో కుప్పంపై చంద్రబాబు ఆశలు వదులుకోవాల్సిందేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో కుప్పం నుంచి చంద్రబాబు తనయుడు నారా లోకేష్ పోటీ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే చిన్నబాబు ఇక్కడ నుంచి పోటీ చేస్తే అసలుకే మోసం వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో ఆయనే కుప్పం నుంచి మరోసారి పోటీ చేస్తారనే టాక్ విన్పిస్తుంది. ఇదిలా ఉంటే చంద్రబాబు ఉత్తరాంధ్ర నుంచి పోటీ చేస్తే ఆ ప్రాంతంలో పార్టీ మళ్లీ పుంజుకుంటుందని సీనియర్ నేతలు సూచిస్తున్నారు. అయితే దీనిపై చంద్రబాబు ఏటూ తేల్చుకోలేకపోతున్నారట. కుప్పం తొలి నుంచి చంద్రబాబుకు సెంటిమెంట్ గా కలిసి వచ్చింది. ఈనేపథ్యంలో ఆయన ఎట్టి పరిస్థితుల్లో ఈ స్థానాన్ని వదులుకునే ప్రసక్తి లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు కుప్పంలో గ్రామస్థాయి నుంచి ప్రక్షాళన చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు విశాఖ నుంచి చంద్రబాబు పోటీ చేస్తే బాగుంటుందని సీనియర్లు కోరుతున్నారు. దీంతో చంద్రబాబు రెండుచోట్ల నుంచే పోటీ చేస్తారనే ప్రచారం సైతం పార్టీలో జోరుగా నడుస్తోంది. అయితే చంద్రబాబు డబుల్ గేమ్ ఆడుతారా? లేదంటే సింగిల్ సీటుపైనే పోటీ చేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి గత అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్నటి ఎంపీటీసీ ఫలితాల వరకు చూస్తే టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా బలహీనం అవుతుందని స్పష్టమవుతోంది. ముఖ్యంగా కుప్పంపై టీడీపీ క్రమంగా పట్టు కోల్పోతున్నట్లే కన్పిస్తుంది. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు పార్టీని తిరిగి ఎలా గాడిన పెడుతారనేది మాత్రం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.



## గుడివాడ లో వంగవీటి పోటీ

విజయవాడ, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయాల్లో ఎప్పటికప్పుడు వ్యూహం మార్చుకుంటూ ఉండాలి. మూస పద్ధతిలో పోతే గట్టెక్కడం కష్టమే. ప్రధానంగా బలమైన నాయకులు ఉన్నప్పుడు స్ట్రాటజీ మారుస్తుండాలి. ఇప్పుడు గుడివాడ నియోజకవర్గంలో టీడీపీ గట్టెక్కడానికి అన్ని రకాలుగా చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఈసారి కొడాలి నాని ఎలాగైనా ఓడించాలన్న కసితో ఉన్నారు. అందుకే సామాజికవర్గాలను బేరీజు వేసుకుని ఈసారి గుడివాడ కాండిడేట్ ఎంపిక ఉండనుంది. గుడివాడ నియోజకవర్గంలో తొలి నుంచి కమ్మ సామాజికవర్గం నేతలే ఎన్నికవుతూ వస్తున్నారు. 1983లో పార్టీ పెట్టినప్పుడు ఎన్టీఆర్ గుడివాడ నుంచి ఎన్నికయ్యారు. తర్వాత రావి శోభనాద్రీశ్వరి ఎన్నికయ్యారు. అక్కడి నుంచి మొన్నటి కొడాలి నాని వరకూ అందరూ కమ్మ సామాజికవర్గం నేతలే గుడివాడ నుంచి ఎన్నికవుతూ వస్తున్నారు. మధ్యలో కాంగ్రెస్ అభ్యర్థిగా కఠారి ఈశ్వరకుమార్ పోటీ చేసి కమ్మ సామాజికవర్గేతర ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. గుడివాడలో ఇప్పటి వరకూ కమ్మ సామాజికవర్గం నేతకే టీడీపీ టిక్కెట్ ఇస్తూ వస్తుంది. గత ఎన్నికల్లోనూ కొడాలి నాని పై విజయవాడ నుంచి దేవినేని అవినాష్ ను బరిలోకి దింపింది. అయితే ఈసారి రూటు మార్చాలని చంద్రబాబు నిర్ణయించారు. కమ్మ సామాజికవర్గం వైసీపీ పై గుర్రుగా ఉంది. అమరావతి రాజధానిని మార్చడం, కమ్మ సామాజికవర్గం పై కక్ష సాధింపులు వంటివి ఆ వర్గం తమకు ఎటూ అండగా ఉంటుంది. అందుకే ఈసారి గుడివాడలో కమ్మ సామాజికవర్గం నేత కాకుండా ఇతర కులాల నుంచి అభ్యర్థిని టీడీపీ బరిలోకి దింపే అవకాశముంది. ఇందులో వంగవీటి రాధా పేరు ప్రముఖంగా విన్పిస్తుంది. వంగవీటి రాధాను గుడివాడలో బరిలోకి దింపితే చుట్టుపక్కల మచిలీపట్నం, పెడన నియోజకవర్గాలపై కూడా ప్రభావం ఉంటుందని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అందుకే ఈసారి గుడివాడలో కమ్మేతర నేతను చంద్రబాబు బరిలోకి దింపనున్నట్లు టాక్.

# హెటిరో దాడులు వెనుక..?

విశాఖపట్టణం, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ రాజకీయం స్టార్ట్ చేసిందా? ఎన్నికలకు ముందు ప్రతి రాష్ట్రంలో అమలు చేసే ఫార్ములాను ఏపీలోనూ అమలు చేస్తుందా? అంటే అవుననే అనుమానాలు వస్తున్నాయి. వరసగా జగన్ సన్నిహితులపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుగుతుండటం ఇందుకు అద్దం పడుతుంది. జగన్ కు అత్యంత సన్నిహితులైన వారిని ఆర్థికంగా ఇబ్బందులు పెట్టడానికే ఈ దాడులు జరుగుతున్నాయని పొలిటికల్ సర్కిళ్లలో టాక్ నడుస్తుంది. నిన్నగాక మొన్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డికి చెందిన రాంకీ సంస్థలపై ఐటీ దాడులు జరిగాయి. ఈ దాడులతో వైసీపీ నేతలను కూడా వదిలిపెట్టబోమని బీజేపీ పరోక్షంగా సంకేతాలను పంపింది. దాదాపు రెండు రోజుల పాటు జరిగిన రాంకీ సంస్థలపై జరిగిన దాడుల్లో ఆదాయపుపన్ను శాఖ అధికారులు అనేక లోపాలు ఉన్నట్లు గుర్తించారు. భారీగా జరిమానా కూడా విధించే అవకాశముందని చెబుతున్నారు. తాజాగా రెండు రోజుల నుంచి జగన్ కు అత్యంత సన్నిహితుడైన పారిశ్రామిక వేత్త పార్థసారథి రెడ్డికి చెందిన హెటిరో సంస్థపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుగుతున్నాయి. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో పెద్దయెత్తున నగదు దొరికిందని వార్తలు వస్తున్నాయి. దాదాపు ఇరవై బృందాలు ఈ దాడులు నిర్వహించాయి. పార్థసారధి రెడ్డి వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ముద్రపడ్డారు. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డితో మంచి సంబంధాలున్నాయి. పార్థసారధి రెడ్డికి చెందిన హెటిరో సంస్థకు విశాఖలోనూ జగన్ ప్రభుత్వం ఇటీవలే స్థలాన్ని కేటాయించింది. టీటీడీలో సభ్యుడిగా కూడా నియమించింది. అత్యంత ధనవంతుడిగా పేరున్న పార్థసారధి రెడ్డి వైసీపీకి ఎన్నికల సమయంలో పెద్దయెత్తున ఆర్థిక సాయం అందిస్తారన్న పేరుకూడా ఉంది. దీంతో బీజేపీ జగన్ ప్రభుత్వాన్ని ఎన్నికలకు మూడేళ్ల ముందు నుంచే టార్గెట్ చేసినట్లు కనిపిస్తుందంటున్నారు. జగన్ సన్నిహితులు మరికొందరిపై ఐటీ దాడులు జరిగే అవకాశముందని అంటున్నారు. హెటిరో డ్రగ్స్ సంస్థల్లో జరుగుతున్న ఐటీ సోదాల్లో వందల కోట్ల నగదు బయట పడడంతో అధికారులే నోరు వెల్లబెడుతున్నారు.. ఐటీ దాడులులో అక్రమాలు వెలుగు చూడడంతో పాట గుట్టల కొద్ద డబ్బులు దర్శనమిస్తున్నాయి.. మూడు రోజులుగా హెటిరో డ్రగ్స్ లో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతుండగా.. రెండో రోజే రూ.100 కోట్లకు పైగా నగదు సీజ్ చేశారనే వార్తలు వచ్చాయి.. కానీ, ఇవాళ ఆ మొత్తం ఏకంగా రూ.200 కోట్లకు చేరినట్టుగా తెలుస్తోంది.. మూడ్రోజులుగా హెటిరో డ్రగ్స్ లో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి.. హెటిరో డ్రగ్స్ కార్యాలయంతో పాటు 22 చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు అధికారులు.. ఈ సోదాల్లో ఇప్పటివరకు రూ. 200 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోదాల్లో భాగంగా.. బోరబండలోని ఓ ఫ్లాట్ నుంచి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు అధికారులు.. ఆ క్యాష్ను ఏకంగా నాలుగు వాహనాల్లో కోఠిలోని బ్యాంక్ కు తరలించినట్టుగా తెలుస్తోంది.. హెటిరో ప్రధాన కార్యాలయంతో పాటు అధికారుల ఇళ్లలోనూ క్యాష్ దొరికినట్టుగా సమాచారం.. ఆ నగదుపై సరైన ఆధారాలు చూపెట్టక పోవడంతో ఆ మొత్తాన్ని సీజ్ చేశారు అధికారులు.. మొత్తంగా రూ. 200 కోట్ల నగదుతో పాటు భారీ మొత్తంలో ఇన్వాయిస్లు స్వాధీనం చేసుకున్నట్టుగా తెలుస్తోంది.

## కడపలో లోకల్, నాన్ లోకల్

కడప, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: బద్వేలు ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ కొత్త స్ట్రాటజీతో ముందుకు వెళ్లాలని తొలుత నిర్ణయించింది. లోకల్, నాన్ లోకల్ నినాదాన్ని తెరపైకి తెచ్చింది. వైసీపీ అభ్యర్థి దాసరి సుధ నాన్ లోకల్ అంటూ ప్రచారాన్ని మొదలుపెట్టింది. ఆమె గెలిస్తే ప్రజలకు అందుబాటులో ఉండరని చెబుతోంది. టీడీపీ అభ్యర్థి రాజశేఖర్ బద్వేలులోనే ఉంటారని బాగానే ప్రచారం చేసింది. అయితే ఉన్నట్లుండి పోటీ నుంచి విరమించుకోవడంతో అభ్యర్థి రాజశేఖర్ అసంతృప్తిలో ఉన్నట్లు తెలిసింది. బద్వేలు ఉప ఎన్నిక ద్వారా తెలుగుదేశం పార్టీ రెండు రకాలుగా లబ్ది పొందాలని ప్రయత్నించాలని తొలుత భావించింది. వైసీపీ మెజారిటీని తగ్గించి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని చెప్పడం ఒకటి కాగా, రెండోది జనసేన, బీజేపీ కలసి పోటీ చేసినా వారి బలమేంటో వారికి మరొకసారి తెలియజెప్పాలని కూడా టీడీపీ భావించింది. బీజేపీతో ఉంటే జనసేనకు కనీస ఓట్లు కూడా రావన్న విషయాన్ని బద్వేలు ఉప ఎన్నిక ద్వారా చెప్పాలని అనుకుందితిరుపతి ఉప ఎన్నికల్లో బీజేపీ, జనసేన బలం ఏంటో తెలిసింది. అప్పటి నుంచే పవన్ కల్యాణ్ వైఖరిలో మార్పు కన్పించింది. బీజేపీతో కలసి పోటీ చేస్తే వచ్చే ఎన్నికల్లో కనీస స్థానాలను కూడా సాధించలేమన్న విషయాన్ని తిరుపతి ఉప ఎన్నికల ద్వారా జనసేన గుర్తించిందని టీడీపీ భావించింది. మరోసారి బద్వేలు ఉప ఎన్నికల్లోనూ జనసేన, బీజేపీ కూటమి ఓటు బ్యాంకును భారీగా గండి కొట్టి జనసేనను తమ వైపుకు తిప్పుకోవాలని రాజశేఖర్ ను పార్టీ అభ్యర్థిగా తొలుత చంద్రబాబు ప్రకటించారు. బద్వేలు ఉప ఎన్నిక జనరల్ ఎన్నికలకు ముందు రాజకీయ సమీకరణాలను మార్చివేస్తాయని టీడీపీ బలంగా విశ్వసిస్తుంది. అందుకే ఇప్పుడు బద్వేలు పోటీ నుంచి తప్పుకుంది. కానీ తనను పిలిపించుకుని బలవంతంగా పోటీకి ఒప్పించారని, కొద్ది రోజులుగా తాను ప్రచారం చేసుకుంటున్నానని, ఖర్చు కూడా అయిందని అభ్యర్థి రాజశేఖర్ చెబుతున్నారు. పొలిట్ బ్యూరో సమావేశం పెట్టి హడావిడి నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. ఇలాగైతే టీడీపీ క్యాడర్ ఏం కావాలని? ఇప్పుడు ఓట్లు ఎవరికి వేయాలో మీరే చెప్పండని అచ్చెన్నాయుడుకు ఫోన్ చేసి నిలదీసినట్లు సమాచారం. మొత్తం మీద బద్వేల్ బరి నుంచి తప్పుకోవడం అక్కడి పార్టీనేతలు, క్యాడర్ లో అసంతృప్తిని రగిలించింది.




## వైసీపీ, బీజేపీలు రాహుకేతువులు: తులసిరెడ్డి

కడప,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రానికి బీజేపీ, వైసీపీలు శనిగ్రహాల్లా, రాహుకేతువుల్లా దాపురించాయని, బద్వేలు ఉప ఎన్నికలో ఈ రెండు పార్టీలను ఓడించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకవైపు కరోనాతో పనులు లేక ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్, ఎరువుల ధరలు పెంచడం అమానుషమన్నారు. జగన్ రెండున్నర సంవత్సరాల పాలన రాష్ట్రానికి ఒక పీడకల అన్నారు. అధికారంలోకి వస్తూనే ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేశారని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ పథకం కింద రూ.8 వేల కోట్లు ఎగ్గొట్టి రైతుల నోట్లో మట్టికొట్టారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే వైసీపీ, బీజేపీలకు డిపాజిట్ కూడా దక్కదని తులసిరెడ్డి స్పష్టం చేశారు.

## తాడికొండ తమ్ముళ్లలో లుకలుకలు

గుంటూరు, అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే.. టీడీపీ కీలకంగా భావించే ప్రాంతానికి చెందిన నాయకుడు. నియోజకవర్గానికి పార్టీ ఇంఛార్జ్ కూడా. ఆయనకు తెలియకుండానే అక్కడ కొందరికి పార్టీ పదవులు ఇచ్చేశారు. పార్టీ ఆయన్ని పట్టించుకోవడం లేదా? సైడ్ చేసిందా? లైట్ తీసుకుంటుందా? ఎవరా నాయకుడు? ఏంటా ప్రాంతం?శ్రావణ్ కుమార్. టీడీపీ మాజీ ఎమ్మెల్యే. రాజధాని అమరావతిలోని కీలక నియోజకవర్గమైన తాడికొండలో 2014లో టీడీపీ నుంచి గెలిచారు. గత ప్రభుత్వం అమరావతికి ప్రాధాన్యం ఇవ్వడంతో అక్కడ కీలకంగా మారారు శ్రావణ్ కుమార్. రాజధానిని ప్రకటించడంతో అమరావతి ప్రాంతంలో టీడీపీకి తిరుగే ఉండబోదని లెక్కలేసుకున్నారు పార్టీ నాయకులు. 2019 ఎన్నికలకు వచ్చేసరికి టీడీపీ ఈక్వేషన్స్ మారిపోయాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్కు తాడికొండ టికెట్ నిరాకరించింది పార్టీ. దీంతో స్థానిక నేతలు చంద్రబాబు దగ్గర పట్టుబట్టి శ్రావణ్కు టికెట్ ఇప్పించుకున్నా ఓటమి తప్పలేదు. ప్రస్తుతం తాడికొండ టీడీపీ ఇంఛార్జ్తోపాటు గుంటూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడిగానూ ఆయనే కొనసాగుతున్నారు. అయినప్పటికీ శ్రావణ్ కుమార్కు తెలియకుండానే కొందరు స్థానికులకు టీడీపీలో పదవులు కట్టబెట్టడం రచ్చ రచ్చ అవుతోంది. పార్టీలో ఎవరికి పదవులు ఇవ్వాలో నియోజకవర్గ ఇంఛార్జులు సూచిస్తారు. లేదా అధిష్ఠానమే ఫలానా వారికి పార్టీ పదవి ఇవ్వాలని భావిస్తే.. అక్కడి ఇంఛార్జ్కు చెబుతుంది. కానీ.. తుళ్లూరు మండలానికి చెందిన ఓ మహిళా నేతను తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్టు ఇంఛార్జ్ శ్రావణ్కుమార్కు తెలియదట. దీంతో ఈ మాజీ ఎమ్మెల్యేకు టీడీపీ పెద్దలు ఎందుకు చెప్పలేదు? 2019లో టికెట్ ఇచ్చే సమయంలో చెడినట్టే.. ఇప్పుడు కూడా గ్యాప్ వచ్చిందా? మాజీ ఎమ్మెల్యేను పట్టించుకోనక్కర్లేదని టీడీపీ భావిస్తోందా? ఆయనకు చెప్పకపోయినా ఫర్వాలేదని అనుకుందా? లేక శ్రావణ్కుమార్ను లైట్ తీసుకుందా? ప్రస్తుతం ఈ ప్రశ్నలే పార్టీలో చర్చగా మారాయి. సదరు మహిళకు పార్టీ పదవి ఇవ్వడంపై ఇంఛార్జ్ శ్రావణ్కుమార్కు కూడా అభ్యంతరాలు ఉన్నాయట. ఆయన కూడా టీడీపీ పెద్దల నిర్ణయంపై అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. ఒక్క శ్రావణ్ కుమారే కాదు.. తుళ్లూరు మండలానికి టీడీపీ కేడర్ కూడా భగ్గుమంది. ఓపెన్గానే తమ అసంతృప్తిని బయటపెట్టారు. టీడీపీ అధిష్ఠానం తమను కించపరించిందని స్థానిక పార్టీ నేతలు.. తమ పదవులకు రాజీనామా చేసి కలకలం రేపారు. అమరావతి జేఏసీ ప్రతినిధులు సైతం అభ్యంతరాలు తెలిపారు. టీడీపీలోని దళిత సంఘాలు భగ్గుమన్నాయి. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రులుగా, ఎంపీలుగా పదవులు అనుభించిన చాలా మంది.. ఓడిన తర్వాత పత్తా లేకుండాపోయారు. మాజీ ఎమ్మెల్యే శ్రావణ్కుమార్ మాత్రం తాడికొండలో పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. అయినప్పటికీ పార్టీ పదవుల పంపకంలో శ్రావణ్ అభిప్రాయం ఎందుకు తీసుకోలేదు? ఆయన్ని అడిగి పదవులు ఇవ్వాల్సిన అవసరం లేదని పార్టీ భావించిందా? అలాంటి అవసరం లేదనుకుందా? మొత్తానికి ఒక పదవి.. టీడీపీ కీలకంగా భావిస్తున్న ప్రాంతంలో పెద్ద చిచ్చే పెట్టింది. మాజీ ఎమ్మెల్యేపై మరోసారి చర్చా మొదలైంది. మరి.. ఈ సమస్య ముదురు పాకాన పడకుండా పార్టీ అధినాయకత్వం ఏ చేస్తుందో చూడాలి.

## టీటీడీ అధికారులపై రమణదీక్షితులు విమర్శలు



తిరుమల,అక్టోబరు 10 ప్రజాపాలన ప్రతినిధి: టీటీడీ అధికారులపై రమణదీక్షితులు విమర్శలు చేశారు. పద్మావతి ఆలయంలో వంశపారంపర్య అర్చకులను నియమించారు కానీ ఏప్రిల్ నుంచి సంభావనలను ఇవ్వడం లేదన్నారు. టీటీడీలోని అడ్మిన్ వల్ల 2018 నుంచి కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. శ్రీవారి గర్భాలయంలోకి ప్రవేశించలేక..పూజా కైంకర్యాలు నిర్వహించలేకపోతున్నామని చెప్పారు. సమస్యల నుంచి వెంటనే అర్చకులకు ఉపశమనం కలిగించాలని సూచించారు.

## "రాధే శ్యామ్" ఫీస్ట్ ఫిక్స్ అయ్యిపోయిందా.?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా దర్శకుడు రాధాకృష్ణ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "రాధే శ్యామ్" కోసం అందరికీ తెలిసిందే. ఎప్పుడు నుంచో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చిత్రం నుంచి వచ్చే ప్రభాస్ బర్త్ డే కానుకగా ఎలాంటి అప్డేట్ వస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే దీనికి సమాధానంగా పలు ఇంట్రెస్టింగ్ విషయాలే వినిపిస్తున్నాయి..కానీ ఏది ఫిక్స్ అయ్యింది అన్నది మాత్రం ఇంకా గోప్యంగానే ఉంది. ప్రస్తుతానికి అయితే ఈ సినిమా నుంచి మోస్ట్ అవైటెడ్ అప్డేట్స్ ఫస్ట్ సింగిల్ మరియు టీజర్ ల కోసమే ఎదురు చూస్తుండగా వచ్చే ప్రభాస్ బర్త్ డే కి టీజర్ ఫిక్స్ అయ్యినట్టు గాసిప్స్ వినిపిస్తున్నాయి. దీనికి ఇంకాఆ రెండు వారాలు కూడా గడువు లేదు మరి ఈ గ్యాప్ లో ఏమన్నా అనౌన్సమెంట్స్ వస్తుందేమో చూడాలి.

# మరోటి వదిలిన 'డేగల బాబ్జీ'



నటుడిగా సుపరిచితుడు అయిన బండ్ల గణేష్ నిర్మాతగా పెద్ద సినిమాలను నిర్మించి బ్లాక్ బస్టర్ బండ్ల గణేష్ అనే పేరును దక్కించుకున్నాడు. ఈమధ్య కాలంలో బండ్ల గణేష్ సినిమాల నిర్మాణం వైపు కొన్ని కారణాల వల్ల మొగ్గు చూపడం లేదు. ఈ సమయంలో ఆయన నటుడిగా రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దం అయ్యాడు. బండ్ల గణేష్ నటుడిగా సెకండ్ ఇన్నింగ్స్ ను మహేష్ బాబు సరిలేరు నీకెవ్వరు సినిమాతో మొదలు పెట్టాడు. క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుసగా సినిమాలు చేస్తాడనుకుంటున్న సమయంలో అనూహ్యంగా బండ్ల గణేష్ హీరోగా నటించేసేందుకు సిద్దం అయ్యాడు. తమిళ మూవీ ఒత్త సెరప్పు అళవు 7 రీమేక్ లో నటించేందుకు సిద్దం అయ్యాడు. జాతీయ అవార్డును దక్కించుకున్న ఆ సినిమా ను హిందీలో కూడా రీమేక్ చేస్తున్న విషయం తెల్సిందే. డేగల బాబ్జీ టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ ను ఇప్పటికే రివీల్ చేయడం జరిగింది. ఫస్ట్ లుక్ తోనే అందరి దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత వరుసగా సినిమాకు సంబంధించిన స్టిల్స్ ను రివీల్ చేస్తూ వస్తున్నారు. తాజాగా మరో ఆసక్తికర పోస్టర్ ను బండ్ల గణేష్ ట్వీట్ చేశాడు. సినిమా శరవేగంగా చిత్రీకరన జరుపుతున్నట్లుగా ఆయన చెప్పుకొచ్చాడు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ నెలలోనే సినిమా ను ముగించేయాలనే పట్టుదలతో యూనిట్ సభ్యులు ఉన్నారని తెలుస్తోంది. వెంకట్ చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ను స్వాతి చంద్ర నిర్మిస్తున్నారు. బండ్ల గణేష్ నటుడిగా ఈ సినిమాలో తనను తాను నిరూపించుకునేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఎమోషన్స్ పండించే మంచి పాత్ర అని.. బండ్ల గణేష్ ఆ పాత్రకు నూటికి నూరు పాళ్లు న్యాయం చేస్తున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. బండ్ల గణేష్ డేగల బాబ్జీ తర్వాత వరుసగా హీరోగా సినిమాలు చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఎంతో మంది పెద్దగా గుర్తింపు లేని వారు.. ప్రతిభ లేని వారు సినిమాల్లో హీరోలుగా నటిస్తుంటే బండ్ల గణేష్ వంటి మంచి నటుడు హీరోగా ఎందుకు నటించకూడదు అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. బండ్ల గణేష్ కు ఉన్న ప్రతిభ కారణంగా ఆయన వరుసగా సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. పెద్ద ఎత్తున అంచనాలున్న డేగల బాబ్జీ సినిమాను వచ్చే ఏడాది ఆరంభంలో థియేటర్ల ద్వారా విడుదల చేస్తారనే టాక్ వినిపిస్తుంది. హిందీలో అమితాబచ్చన్ ప్రధాన పాత్రలో ఈ రీమేక్ రూపొందుతోంది. తెలుగు లో బండ్ల గణేష్ రీమేక్ చేస్తున్నాడు.

# బాలయ్య 'ఆహా' షో రెండు కీలక అప్డేట్స్




నందమూరి బాలకృష్ణ టాక్ షో గురించి గత వారం రోజులుగా మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. కొందరు అభిమానులు ఇంకా కూడా బాలయ్య టాక్ షో చేయడం ఏంటీ అంటూ అనుమానం వ్యక్తం చేస్తుంటే.. మరి కొందరు షాక్ లో ఉన్నారు.. మరి కొందరు ఆనందంలో తేలిపోతున్నారు. మొత్తానికి బాలయ్య ఆహా ఓటీటీ లో టాక్ షో తో కనిపించడం కన్ఫర్మ్ అయ్యింది. ఆ విషయంలో ఎలాంటి డౌట్ లేదు అంటూ ఆయన సన్నిహితులు స్వయంగా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆహా నుండి ఒకటి రెండు వారాల్లో అఫిషియల్ అనౌన్స మెంట్ వస్తుందనే టాక్ కూడా వినిపిస్తుంది. క్రిష్ దర్శకత్వంలో ఈ టాక్ షో నడువనుంది. మొదటి సీజన్ లో పది లేదా పన్నెండు మంది స్టార్స్ తో ఈ టాక్ షో కొనసాగబోతుందట. ఈ టాక్ షో గురించిన రెండు కొత్త విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. అందులో మొదటిది దీపావళి సందర్బంగా ఈ టాక్ షో లోని మొదటి ఎపిసోడ్ ను స్ట్రీమింగ్ చేయబోతున్నారు. అంతకు ముందే టాక్ షో గురించి అధికారికంగా ఆహా వారు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక టాక్ షో లో మరో ఆసక్తికర విషయం ఏంటీ అంటే మొదటి ఎపిసోడ్ కు గాను మోహన్ బాబును గెస్ట్ గా తీసుకు వస్తున్నారట. బాలకృష్ణ మరియు మోహన్ బాబుల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మంచు విష్ణు మా ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న ఈ సమయంలో బాలయ్య ఫుల్ సపోర్ట్ ను తెలియజేసిన విషయం తెల్సిందే. అలా మంచు మరియు నందమూరి ఫ్యామిలీల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నట్లుగా పలు సందర్భాల్లో నిరూపితం అయ్యింది. అందుకే తనకు అప్తుడు అయిన బాలయ్య కోసం మోహన్ బాబు గెస్ట్ గా వచ్చేందుకు ఓకే చెప్పారని టాక్ వినిపిస్తుంది. దీపావళి సందర్బంగా మోహన్ బాబు ప్రథమ గెస్ట్ గా రాబోతున్న ఈ షో దుమ్ము లేపడం ఖాయం అనే నమ్మకంతో ఆహా వారు ఉన్నారు. మోహన్ బాబు మాత్రమే కాకుండా ప్రముఖ స్టార్స్ ను ఈ టాక్ షో కు తీసుకు వస్తారనే టాక్ వినిపిస్తుంది. సీనియర్ స్టార్ హీరోలు హీరోయిన్స్ ప్రముఖ నటీ నటులు మరియు దర్శక దిగ్గజాలు సంగీత దర్శకులు ఇలా ఎంతో మందితో ఆహా టీమ్ ప్రస్తుతం చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. ఇక మరో ఆసక్తికర విషయం ఏంటీ అంటే ఈ టాక్ షో కు అన్ స్టాపబుల్ అనే టైటిల్ ను ఖరారు చేశారని అంటున్నారు. ఇంగ్లీష్ టైటిల్ అయినా కూడా మంచి ఫీల్ ఉన్న టైటిల్ అవ్వడం వల్ల దీన్ని ఖరారు చేసినట్లుగా ఆహా యూనిట్ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. టైటిల్ కు తగ్గట్లుగా మంచి టాప్ స్టార్స్ తో టాక్ షో ను నిర్వహించి అందరిని ఆకట్టుకునే విధంగా ఇంటర్వ్యూలు ఉండాయనే నమ్మకంతో ఆహా టీమ్ ఉన్నారు. బాలయ్య షో తో ఆహా రేంజ్ మరింత పెరగడం ఖాయం గా కనిపిస్తోంది.

# మాస్ లో కొండపొలం దూకుడెంత?





దర్శకుడు క్రిష్ తెరకెక్కించే సినిమాలకు తొలి నుంచి ఒక సెక్షన్ ఆడియెన్ కాస్త దూరమేననే విమర్శ ఉంది. క్లాసికల్ గా మూవీని తెరకెక్కించడంలో అతడు స్పెషలిస్ట్. కానీ మాస్ ని థియేటర్లకు రప్పించే నైపుణ్యంలో కొంత వెనకబడ్డాడని క్రిటిక్స్ లో విశ్లేషణలు ఉన్నాయి. ఈసారి కూడా అతడు వైష్ణవ్ తేజ్ కోసం ఎంపిక చేసుకున్న స్క్రిప్ట క్లాసీ నేరేషన్ తో ఉన్నదే. అది మల్టీప్లెక్స్ ఆడియెన్ ని క్లాస్ ని మెప్పించే చిత్రమని సమీక్షకులు విశ్లేషించారు. ఇటీవల ఆడియెన్ మైండ్ సెట్ మారుతోందని ఆశించినా కానీ కొండపొలం కి అలాంటి ఊపు కనిపించలేదనేది ట్రేడ్ టాక్. కొండపోలం అనేది కొంత మంది ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని తీసిన సినిమా. ఇప్పుడు ఈ చిత్రం నిన్న విడుదలైంది. మంచి సమీక్షలను పొందగలిగింది. కానీ అనేక ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ చాలా నీరసంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని బి- సి సెంటర్లలో వసూళ్లు నీరసంగా ఉన్నాయన్న టాక్ ఉంది. మాస్ జనం థియేటర్ల వైపు రాకపోవడం మైనస్ గా మారిందని టాక్. ఈ వారాంతంలో సినిమాకు మంచి కలెక్షన్లు రావాలి. లేకపోతే నిర్మాతలు కాస్త ఇబ్బంది పడతారు. ఈ చిత్రం సీరియస్ డ్రామా కావడంతో.. సాధారణ ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లడం లేదు. మునుముందు సినిమా రిజల్ట్ ఎలా ఉంటుందో కాలమే తెలియజేస్తుంది.

అభిరుచితో తీసాడు కానీ..

కొండపొలం లాంటి ప్రయోగానికి మంచి సమీక్షలే వచ్చాయి. చక్కని సాహిత్యాభిరుచి ఉన్న దర్శకుడు క్రిష్.. రాయలసీమ రచయిత సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి రాసిన 'కొండపొలం' అనే పుస్తకాన్ని ఉన్నదున్నట్లుగా తెరపైకి తీసుకురావడానికి చేసారు. కథానుసారం.. కరవు కాలంలో గొర్రెలకు మేత.. నీళ్లు దొరకడం కష్టమైపోయినప్పుడు ఊరి వాళ్లు తమ గొర్రెల మందల్ని తీసుకుని అడవికి వెళ్లి కొన్ని నెలల పాటు అక్కడే ఉండి మళ్లీ పరిస్థితులు బాగుపడ్డాక తిరిగి వచ్చే ప్రక్రియ సాగుతుంది. హీరో హీరోయిన్లను ఇలా గొర్రెలు మేపుకునేవాళ్లలా చూపించి.. ఈ కొండపొలం అనే కాన్సెప్ట్ మీద పూర్తిగా అడవి నేపథ్యంలో సినిమా తీయడం తెలుగులో పెద్ద సాహసమే. ఐతే కమర్షియల్ లెక్కలేసుకోకుండా మంచి కథల్ని చెప్పడానికే ప్రయత్నించే క్రిష్.. ధైర్యంగా ఈ సాహసం చేశాడు. కథలో ఉన్న బలానికి తోడు.. క్రిష్ కథన నైపుణ్యం కూడా తోడై.. 'కొండ పొలం' ఆసక్తికరంగానే సాగుతుంది. కానీ క్రిష్ తీసిన గమ్యం.. వేదం.. కంచె లాంటి చిత్రాల్లో మాదిరి ప్రేక్షకులను కదిలించే బలమైన ఎమోషన్ లేకపోవడం 'కొండపొలం'కు మైనస్ అయిందని విమర్శలొచ్చాయి. కొత్తగా అనిపించే కథాకథనాలు.. రెండు గంటలకు పైగా నిడివిలో బోర్ కొట్టించకుండా సాగిపోయే సన్నివేశాలు.. కథనంలోని వేగం కాలక్షేపానికి ఢోకా లేకుండా చేస్తాయి కానీ.. ఎమోషనల్ గా వెయ్యాల్సినంత ఇంపాక్ట్ మాత్రం 'కొండపొలం' వేయదన్న సమీక్ష లు వచ్చాయి. క్రిష్ తనవంతు ప్రయత్నం చేశారు. నటీనటులు చక్కని ప్రతిభను కనబరిచారు. కానీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల లాంగిటివిటీ ఎలా ఉంటుంది అన్నదే ఇక్కడ డిసైడింగ్ ఫ్యాక్టర్ కానుంది.

# బాలీవుడ్ హీరోని పెళ్లాడుతున్న రకుల్



సెలబ్రిటీలకు షాక్ లివ్వడం కొత్తేమీ కాదు కానీ.. ఉన్నట్టుండి అందాల రకుల్ ప్రీత్ సింగ్ సడెన్ బాంబ్ పేల్చింది. తన ప్రియుడిని పరిచయం చేయడమే గాక అతడిని పెళ్లాడేస్తున్నానని ప్రకటించి సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చింది. ఇంతకీ ఎవరా ప్రియుడు...? అంటే.. బాలీవుడ్ నిర్మాత తనయుడు.. హీరో జాకీ భగ్నాని. రకుల్ ప్రీత్ సింగ్ తన 31వ పుట్టినరోజు సందర్భంగా అతడితో తన అనుబంధాన్ని ధృవీకరించారు. జాకీ భగ్నానీ తన ప్రేయసి రకుల్ రొమాంటిక్ పుట్టినరోజు పోస్ట్ లో తన ప్రేమను ఖాయం చేసాడు. అందమైన రొమాంటిక్ సందేశంతో పాటు ఈ స్పెషల్ డే సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపే స్వీట్ ఫోటోగ్రాఫ్ ని షేర్ చేశాడు. ఈ చిత్రంలో జాకీ .. రకుల్ చేతులు పట్టుకుని నడుస్తున్నట్లుగా కనిపిస్తోంది. మీరు లేకుండా రోజులు రోజులు అనిపించవు. మీరు లేకుండా అత్యంత రుచికరమైన ఆహారాన్ని తినడం సరదా కాదు. నాకు ప్రపంచం అంటే అత్యంత అందమైన ఆత్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు పంపడం !!! ఈ రోజు మీ చిరునవ్వు వలె మెరుస్తూ ఉండండి. మీలాగే అందంగా ఉండండి. హ్యాపీ బర్త్ డే మై (హార్ట్ ఎమోజి) డార్లింగ్ రకుల్ప్రీత్ అంటూ జాకీ భగ్నానీ విషెస్ తెలిపాడు. అనేక కౌగిలింతల ఎమోజీలను ఈ వ్యాఖ్యలకు జోడించాడు. రకుల్ అదే చిత్రాన్ని తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసి థాంక్యూయు మై (హార్ట్ ఎమోజి)! ఈ సంవత్సరం మీరు నాకు అతిపెద్ద బహుమతి! నా జీవితానికి కలర్ జోడించినందుకు థ్యాంక్యూ. నా స్టాఫ్ ని నవ్వించినందుకు థ్యాంక్యూ.. నాన్ స్టాప్ థాంక్యూ యు యు! ! (హార్ట్ ఎమోజీలు) భగ్నానీ అంటూ రకుల్ ఎమోషనల్ అయ్యింది. కృతి సనోన్ సహా సాటి నాయికలు అభిమానులు హార్ట్ ఈమోజీలతో స్పందించారు. వ్యాఖ్యల విభాగంలో విజిల్ అని కృతి సనన్ రాసింది. టైగర్ ష్రాఫ్- ఆయుష్మాన్ ఖురానా- జాక్వెలిన్ ఫెర్నాండెజ్- కాజల్ అగర్వాల్- పాత్రలేఖా -సోఫీ చౌదరి ఈ పోస్ట్ ని హార్ట్ ఎమోజీలతో ముంచెత్తారు. రకుల్ రిలేషన్ షిప్ గురించి కొందరికి ముందే తెలుసు. వారిలో నటి లక్ష్మీ మంచు స్పందిస్తూ మసెల్టోవ్! సరిగ్గా ఈ ప్రేమను బిగ్గరగా ఆటవికంగా జరుపుకోవాలి అని వ్యాఖ్యానించారు. స్టైలిస్ట్ నీరజ కోన ఇలా వ్యాఖ్యానించారు. అయ్యో .. నేను లక్కుతో ఏకీభవిస్తున్నాను !! ఇది సరైన సమయం ... మీ ఇద్దరికీ సంతోషం అంటూ వ్యాఖ్యల్ని జోడించారు. రకుల్ ఒకప్పుడు తనకు ఎలాంటి భాగస్వామి కావాలనుకుంటుందో ఓ ఇంటర్వ్యూలో ఓపెనయ్యారు. ప్రముఖ వెడ్డింగ్ మ్యాగజైన్ తో మాట్లాడుతూ-నా భాగస్వామికి జీవితంలో ఒక అభిరుచి.. మంచి ఉద్దేశ్యం ఉండాలి. నేను సన్నిహిత కుటుంబం నుండి వచ్చాను. సైనికుల కుటుంబ నేపథ్యంలో పెరిగాను. కాబట్టి అతను ఖచ్చితంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని ఆస్వాధించే వ్యక్తిగా ఉండాలి అంటూ రకుల్ వ్యాఖ్యానించింది. ఆమె వివాహ ప్రణాళికల గురించి మాట్లాడుతూ-ఇది 100 మంది సన్నిహితులు మరియు కుటుంబ సభ్యులతో సన్నిహిత సంబంధంగా ఉండాలి. బీచ్ లో డెస్టినేషన్ వెడ్డింగ్ కి ప్రాధాన్యతనిస్తాను అని తెలిపారు. రకుల్ హిందీ - తెలుగులో బిజీ స్టార్. బాలీవుడ్ లో అర్జున్ కపూర్ నటించిన సర్దార్ కా గ్రాండ్సన్ చిత్రంలో కనిపించింది. ఇటీవలే తెలుగులో కొండపొలం రిలీజైంది. జాకీ భగ్నానీ కొన్ని విజయవంతమైన చిత్రాల్లో హీరోగా నటించాడు. కానీ ఇప్పుడు నిర్మాణంలోకి అడుగుపెట్టాడు. గతంలో జాకీ యంగిస్థాన్- ఫాల్తు- రంగ్రేజ్- మిత్రొన్ చిత్రాల్లో నటించాడు. కూలీ నెం-1 జవానీ జానేమాన్ తదితర సినిమాలకు నిర్మాతగా వ్యవహరించాడు బెల్ బాటమ్ సహ నిర్మాతగా కొనసాగుతున్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com